ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74603
Office — 72244

★ Regd.A-369.

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

110900

ఆంధ్రభూమి చందా రేట్లు

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
సంవత్సరానికి	రు. 27-00	28-00	36-00
అర్ధ సంవత్సరానికి	రు. 14-00	15-00	19-00
మూడు నెలలకు	రు. 7-00	8-00	10-00

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

కాంజుయల్ 9½ అం॥ వరకు కాలం అం॥ 18		4-00
కంటాక్టు 100 అం॥ 12 నెలలకు	,,	3-00
కంపెనీ, టెండరు నోటీసులు	,,	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	,,	4-00

సంపుటి 4 : సంచిక 227 * సికింద్రాబాద్ 21-5-1964 గురువారం * 6 పేజీలు : 7 నయాపైసలు

భద్రతామండలిలో చర్చలవల్ల పాకిస్తాన్ సాధించినదేమీ లేదు

సభ్యదేశాల వైఖరి ఇండియాకు అనుకూలంగా మారినదని శ్రీ చాగ్లా వివరణ

బొంబాయి, మే 20

భద్రతామండలిలో కాశ్మీర్ పై జరిగిన చర్చలలో పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో ఆశించినట్టు ఏమీ సాధించలేక పోయారనీ, మండలి సమావేశం అనవసరం అవసరం అవాస్తవికం వృథాప్రయాస అనీ భద్రతామండలిలో భారత ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించి, నేడే యిక్కడికి తిరిగి వచ్చిన శ్రీ ఎం. సి. చాగ్లా విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు.

అయితే అక్కడి వాతావరణం మనకు మరికొంత అనుకూలంగా పరిణమించిందని, పోయినసారి ఒక తీర్మానాన్నిగాని ఏకీభావాన్ని కానీ సాధించడానికి ప్రయత్నాలు జరగగా, ఈసారి కేవలం చర్చల సమీక్షమాత్రం జరిగిందనీ, మండలి అధ్యక్షుడు చర్చల వివరాలపై ఒక ప్రకటన చేయడంతో సమావేశం సమాప్తమయిందనీ ఆయన తెలియజేశారు.

శ్రీ భుట్టో కాశ్మీర్ లో బహిరంగ తిరుగుబాటు జరుగుతున్నదనీ, మనం కాశ్మీర్ ను భారత దేశంలో విలీనం చేసేస్తున్నామనే సాకుతో మండలి సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరారు కాని తమ వాదనలను ఆయన రుజువు చేసుకోలేక పోయారు.

కాశ్మీర్ విలీనీకరణ ఎప్పుడో పూర్తయింది. మరికొంత విలీనీకరణ అనే ప్రసక్తే లేదు. కాశ్మీర్ లో తిరుగుబాటు జరుగుతున్నదనడానికి ఏమీ దాఖలాలేదు. ఈచర్చలలో మనకు అనుకూలమైన మరో అంశమేమిటంటే సమావేశంలో ప్రసంగించిన వారిలో ఎవరూకూడా పాత తీర్మానాల ప్రసక్తి కాని, స్వయం నిర్ణయాధికార ప్రసక్తి కానీ తీసుకొనిరాలేదు. ఇండియాలో పరిస్థితి మెరుగా వున్న సంగతినీ భారత పాకిస్తాన్ హోం మంత్రులు త్వరలో సంప్రదింపులు కొనసాగించబోతున్న సంగతి షేక్ అబ్దుల్లా విడుదలయి, ప్రధాని నెహ్రూతో చర్చలు సాగిస్తున్న సంగతినీ ఎక్కువగా పేర్కొనడం జరిగింది.

కొందరు సభ్యులు కాశ్మీర్ వ్యవహారంలో సమితి ప్రధాన కార్యదర్శిని చొప్పించాలని ప్రయత్నించారు కానీ ఇరు పక్షాలకు అంగీకార మయినప్పుడే ఈ పని చేయాలని సభ్యులలో అధిక సంఖ్యాకులు భావించడం వలన అది సాధ్యం కాలేదు.

సమితి ప్రధాన కార్యదర్శి ఊథాంట్ వట్ల భారత దేశానికి అపారమైన గౌరవం ఉన్నది. ఆయన మనకు మంచి స్నేహితుడు ఆయన భారత దేశానికి రావాలని నేనాయన్ని ఆహ్వానించాను. ఆయన ఎక్కడికైనా వెళ్ళవచ్చు ఎవరితోనైనా మాట్లాడవచ్చు. మనదేశం ఎలాంటి ఇనవకేరలూలేవు కాబట్టి ఆయన కాశ్మీర్ కు కూడా వెళ్ళవచ్చు అయితే ఇవన్నీ కూడా ఆయన ప్రయివేట్ వ్యక్తిహోదాలోనే సాగించవలసి వుంటుంది, అని శ్రీ చాగ్లా అన్నారు.

అబ్దుల్లా ప్రసక్తే రాలేదు

షేక్ అబుల్లాను భద్రతా మండలి చర్చలలో పాల్గొనడానికి పిలవాలన్న భుట్టో సూచనను మండలి అధ్యక్షుడు ఎక్కడా ప్రస్తావించను కూడా లేదనీ, ఏ సభ్యుడూ కూడా లేదనీ ఏ సభ్యుడు కూడా ఆ విషయానికి అట్టే ప్రాధాన్యం యివ్వలేదనీ శ్రీ చాగ్లా వెల్లడించారు.

కాశ్మీర్ సమస్యను కేవలం ఉభయ పక్షాల ముఖాముఖి చర్చల ద్వారా మాత్రమే పరిష్కరించ వచ్చునని సభ్యులందరూ గుర్తించారనీ తాను భావిస్తున్నట్లు, మూడో పక్షం జోక్యం చేసుకొంటే, అది నమస్కారపరిష్కారానికి దోహదం కలిగించకపోగా, పరిష్కారావకాశాలకు మరింత అవకారం అడ్డంకి కలిగిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

చర్చలలో ప్రతిస్థాయిలోనూ తమ సహాయ సహకారాలను అందించిన చెకోస్లొవేకియా, రష్యా ప్రతినిధులకు భారతదేశ ప్రశంసలను, కృతజ్ఞతను బహిరంగంగా వ్యక్తపరచుతున్నానని కూడా ఆయన అన్నారు.

భారత ప్రతినిధి వర్గంలోని మరో సభ్యుడు కామన్ వెల్త్ కార్యదర్శి శ్రీ సి. యస్. ఝా కూడా అదే విమానంలో తిరిగి వచ్చారు.

శ్రీ చాగ్లా ఇక్కడ రెండు మూడు రోజులు గడిపి న్యూఢిల్లీకి బయలుదేరి పోతారు.



ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ సాంస్కృతిక సంఘ ఉత్సవాలలో సోమవారంనాడు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోపన్యాసం చేసినప్పటి దృశ్యం

మాస్కోలోని అమెరికా దౌత్యకార్యాలయం గోడలలో మైక్రోఫోన్లు

వాషింగ్టన్, మే 20 (రాయిటర్)

మాస్కోలోని అమెరికన్ దౌత్య కార్యాలయం గోడలలో అనేక మైక్రోఫోన్లు ఉన్నాయని కనుగొన్నట్టు విదేశాంగ శాఖ ప్రకటించింది.

గోడలలో రహస్యంగా మైక్రోఫోన్లు అమర్చినందుకు అమెరికా రష్యాకు తీవ్ర ఆక్షేపణ తెలియజేసింది.

1953 సంవత్సరం మే నెలలో రష్యా ప్రభుత్వంనుండి అమెరికా ప్రభుత్వం ఈ భవనాన్ని అద్దెకు తీసుకున్నది తాము ఆ భవనాన్ని అద్దెకు తీసుకున్న నాటినుండి గోడల లోపల మైక్రోఫోన్లు ఉండి ఉంటాయని విదేశాంగ శాఖ ప్రకటనలో పేర్కొన్నారు.

మైక్రోఫోన్లు కనుగొనబడిన నాటికి అందులో కనీసం కొన్నయినా పనిచేస్తున్నాయని ప్రకటనలో వెల్లడించారు. ముఖ్యమైన సమాచారమేమైనా బైటపడటం ఏమైనా జరిగిందేమో తెలుసుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు.

గత ఏప్రిల్ నెల 28వ తేదీన మొదటిసారిగా గోడలలో మైక్రోఫోన్లు అమర్చి ఉన్నట్టు కనుగొన్నారు. అప్పటినుండి నేటివరకు అలాంటివి 40 మైక్రోఫోన్లు బైటపడ్డాయి. రష్యాలో అమెరికా దౌత్య కార్యాలయం నెలకొన్న 11 సంవత్సరాల కాలంనుండి ఇవి పని చేస్తూనే ఉండిఉంటాయని ఒక అధికారి అన్నారు. మైక్రోఫోన్లు బైటపడిన విషయంగురించి అమెరికా మిత్రదేశాలకు తెలియచేసింది.

దౌత్య కార్యాలయంలో ఇటువంటి ఏర్పాట్లు ఏమైనా ఉండవచ్చునన్న అనుమానం కొలది సంభాషణలు జాగ్రత్తగా జరుగుతూంటాయని, అయినప్పటికీ రహస్యాలు ఏమైనా బైటపడినవేమో తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆ అధికారి చెప్పారు.

మొదటి మైక్రోఫోన్ కనుగొనడానికి ముందు వాషింగ్టన్ నుండి వచ్చిన ఆ దేశాలను పురస్కరించుకొని దౌత్యశాఖాధికారులు భవనంలో ఒక గదిని పూర్తిగా ధ్వంసం చేశారు అమెరికన్ దౌత్యకార్యాలయంలో మాట్లాడుకునే విషయాలను వినడానికి సోవియట్ అధికారులు ఏవైనా సాధనాలను అమర్చారేమో తెలుసుకోవడానికిగాను ఒక గదిని పడగొట్టాలని ఆదేశించడం జరిగింది.

ఐదు ఉక్కు కర్మాగారాలు రష్యానికి దక్కుతాయా?

న్యూఢిల్లీ, మే 19

ప్రభుత్వరంగంలో స్థాపించనున్న అయిదవ ఉక్కు కర్మాగారానికి స్థల నిర్ణయంలో బైలదిల్లా-విశాఖపట్నం ప్రాంతంకంటె గోవా-హోస్పేట్ ప్రాంతానికి ఎక్కువ అవకాశం కలదని ఉక్కు గనులు భారీ ఇంజనీరింగు శాఖమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు ఇక్కడ విలేకరుల గోష్ఠిలో చెప్పారు.

నేపాల్ లో భారత దయాళ్ మృతి

ఖాట్మండూ, మే 20

నేపాల్ లో భారత రాయబారి శ్రీ హరిశ్వర్ దయాళ్ నిన్నరాత్రి తూర్పు నేపాల్ లో మరణించారు.

అక్కడొక మూడు వారాలపాటు పర్యటించే నిమిత్తం శ్రీ దయాళ్ భార్యతో కలిసి వెళ్లారు.

వారిద్దరూ ఎవరెస్ట్ శిఖరం దిగువ భాగంలో విడిదిచేసి వుండగా ఆయనకు హఠాత్తుగా దగ్గు జలుబు పట్టుకొని జబ్బుచేసింది. ఇక్కడి డాక్టర్ లతో సంప్రతించి వారి సలహా తీసుకొన్నారు. కాని గత అర్ధరాత్రికొంత ముందుగా హఠాత్తుగా మృతి చెందారు.

ఆయన భౌతిక కాయాన్ని అక్కడి నుండి హెలికాప్టర్ లో ఖాట్మండూకు తీసుకొని రావడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

శ్రీ దయాళ్ వయస్సు 49 సంవత్సరాలు గోర్ఖా చేప అనే చోట ఆయన మరణించారు నేపాల్ రాజధానిలో విదేశీ రాయబార కార్యాలయాల వద్ద పతాకాలను అవనతం చేశారు.

రాష్ట్రపతి సంతాపం

న్యూఢిల్లీ, మే 20

రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ శ్రీమతి లీలాదయాళ్ కు ఒక సందేశం పంపుతూ, శ్రీ హరిశ్వర్ దయాళ్ మరణించారన్న వార్త నాకు తీవ్రమైన విచారం కలిగించింది. కొద్దిరోజుల క్రితం ఆయనను చూసినప్పుడు ఆయన ఎంతో ఉల్లాసంగా కనిపించారు. మీకు కలిగిన ఈ విషాదకరమైన ఎడబాటుకు నాగాఢ సంతాపాన్ని వ్యక్తపరుస్తున్నాను". అని తెలియజేశారు

ఉపరాష్ట్రపతి సంతాపం

శ్రీ హరిశ్వర్ దయాళ్ మరణించారన్న వార్తవిని దిగ్భ్రాంతుడనయ్యాను శ్రీ దయాళ్ ఎంతో మంచివారు, సమర్థవంతమైన అధికారి. ఆయన మృతి ఆయనను ఎరిగినవారందరికీ ఎంతో విచారం కలిగిస్తుంది. అని ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ తన సందేశం పంపించారు.

డాక్టర్ బాలిగా అస్తమయం

బొంబాయి, మే 20

ప్రఖ్యాత బొంబాయి సర్జన్ డాక్టర్ ఎ. వి. బాలిగా, గుండెజబ్బుతో నిన్న లండన్ లో మరణించారని నేడిక్కడకు చేరిన సమాచారంవల్ల తెలుస్తోంది.

వియన్నాలో సర్జన్ల మహాభకు హాజరవడానికి వెళ్ళిన డాక్టర్ బాలిగా, విశ్రాంతి తీసుకోవడానికి లండన్ వెళ్ళారు; లండన్ లో ఆకస్మికంగా జబ్బుచేసి ఆయన మరణించారు.

ప్రస్తుతం మైసూరు రాష్ట్రంలో ఉన్న శ్రీమతి బాలిగా నేటి సాయంత్రం బొంబాయి చేరతారు.

డాక్టర్ బాలిగా మృతదేహాన్ని బొంబాయి తీసుకురావడానికి ఏర్పాట్లు చేశారు.

ఐర్మా పత్రిక 'నేషన్' కార్యాలయం మూసివేత

రంగూన్, మే 20 (పి.టి.ఐ)

ఇంగ్లీష్ దినపత్రిక "నేషన్" నిన్న వెలువడలేదు. బ్రిటిష్ సంస్థ "నేషన్ లా అండ్ గ్రిండ్లేస్" బ్యాంకువారు "నేషన్" కార్యాలయానికి సీలువేసిన ఫలితంగా పత్రిక రాలేదు.

ముద్రణ విభాగాన్ని కాకట్టుపెట్టి తీసుకున్న పైకం చెల్లించని కారణంగా బ్యాంకువారు సీలువేయడం జరిగింది.

కౌన్సిల్ ఎన్నికలలో 3 స్థానాలు పోటీలేకుండా కాంగ్రెస్ హస్తగతం

హైదరాబాద్, మే 19

శాసనమండలికి స్థానిక సంస్థల నియోజకవర్గాల నుండి జరుగుతున్న ఎన్నికలలో ముగ్గురు కాంగ్రెస్ అభ్యర్థులు శ్రీ ఎర్రం సత్యనారాయణ, శ్రీ మాణిక్ రావు, శ్రీ హీరాలాల్ మోరియా పోటీలేకుండా ఎన్నికైనారు.

హైదరాబాద్, ఖమ్మం స్థానిక సంస్థల నియోజకవర్గాలలో ఈ ముగ్గురుమినహా ఇతర నామినేషన్లు దాఖలు కాలేదు

నామినేషన్ పత్రాలు దాఖలు చేయడానికి నేడు ఆఖరి గడువు.

హైదరాబాద్ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎర్రం సత్యనారాయణ శాసనమండలిలో ఇంతవరకు సభ్యుడుగా ఉన్నారు. శ్రీ మాణిక్ రావు హైదరాబాద్ జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడు.

నామినేషన ఉపసంహరణకు గడువు ముగిసిన తర్వాత ఈ ముగ్గురు ఎన్నికైనట్టు అధికారికంగా ప్రకటిస్తారు.

శాసనమండలికిస్థానిక సంస్థలనియోజకవర్గాల నుండి జరిగేఎన్నికలలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో నామినేషన్ పత్రాలు నేడు దాఖలు చేసారు.

శాసనమండలిలో ఖాళీఏర్పడ్డ 12 స్థానాలకు కాంగ్రెస్ పోటీ చేస్తున్నది.

శ్రీ ఎర్రం సత్యనారాయణ, శ్రీ ఎం మాణిక్ రావు హైదరాబాద్ జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ వద్ద నామినేషన్లు దాఖలు చేసారు.

ఈ నెల 21వ తేదీన నామినేషన్లపరిశీలన జరుగుతుంది. ఉపసంహరణకు

(మిగతా 6వ పేజీలో)

శ్రీ రాజు ఆరోగ్యంలో మార్పులేనిస్థితి

చండీగఢ్, మే 20 (పి.టి.ఐ)

శ్రీ పి.వి.జి.రాజుకు ఇంకా స్పృహ రాలేదనీ, ఆయన పరిస్థితిలో మార్పు లేదని నేటి ఉదయం వెలువడిన వైద్య ప్రకటనలో పేర్కొన్నారు.

నేటి ఉదయం చండీగఢ్ కు వచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి రిహర్సి ఇన్ స్టిట్యూట్ కు వెళ్ళి శ్రీ రాజును చూసారు.

అవినీతి దేశానికే హానికరం

శ్రీ నందా హెచ్చరిక

అహ్మదాబాద్, మే 20 (పి టి ఐ)

మనదేశంలో ప్రజాస్వామ్యం మనగలగడానికి గాను అవినీతిని నిర్మూలించడం అత్యావశ్యకమని కేంద్రమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

దేశ వ్యవస్థ అరాచకంపాలు కాకుండా ఉండాలంటే అవినీతి అనేది ఉండగూడదని నందా అన్నారు. అవినీతి నిర్మూలన కష్టసాధ్యమే అయినప్పటికీ ప్రజలు, ప్రభుత్వం కూడా అవినీతిని రూపుమాపడానికి విజయవంతంగా కృషి చెయ్యాలని ఆయన అన్నారు.

ఇక్కడ భారత సేవక్ సమాజ్ భవనంలో జరిగిన ఒక సమావేశంలో శ్రీ నందా పై విధంగా అన్నారు. సమావేశంలో సంయుక్త సదాచార సమితి గుజరాత్ శాఖను ఏర్పాటు చేశారు. ప్రముఖ సంఘ సేవకుడు శ్రీ రవిశంకర మహారాజ్ ను సమితిశాఖ అధ్యక్షుడుగా నియమించారు.

అవినీతి నిర్మూలన విషయంలో ప్రజలు నిస్పృహ చెందనవసరంలేదని ఆయన అన్నారు.

రాజీనామా నిర్ణయాన్ని మార్చుకోవడానికి త్రిపాఠీ నిరాకరణ

లక్నో, మే 20

మంత్రిపదవికి రాజీనామా సమర్పించిన శ్రీ కమలాపతి త్రిపాఠీ నిర్ణయాన్ని మార్చుకోవడానికి అంగీకరించడంలేదు.

పశువులను దొంగిలిస్తున్న అంతర్ రాష్ట్ర ముఠా పట్టివేత

బ్రాహ్మణవాడి, మే 20

అంతర్ రాష్ట్ర పశువుల దొంగల ముఠాకు చెందిన ఐదుగురు వ్యక్తులను బీదర్ జిల్లా, భాల్కీ తాలూకాలోని ఒక గ్రామంలో అరెస్టు చేశారు.

పోలీసు ఇనస్పెక్టర్ శ్రీ వీరభద్రప్ప చవాడి చేలోని ఒక గ్రామంపై ఆకస్మిక దాడి జరిపి ఒక ఇంటినుండి సుమారు వెయ్యి, దొంగ పత్రాలను అరడజను దొంగ చిత్రాలను, ఎక్కడా లేనటువంటి ఒక దొంగ పంచాయతీ పేరుతోగల ఒక రబ్బరు స్టాంపును స్వాధీనం చేసుకున్నారు.

మహా రాష్ట్రంలోని ఉస్మానాబాద్ జిల్లా, మైసూర్ లోని బీదర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ లోని మెదక్, నిజామాబాద్ జిల్లాలలో, చాలా కాలం నుండి వీరు పశువులను దొంగిలించి, విక్రయిస్తున్నారని తెలుస్తోంది. వీరు అనేక పశువులను దొంగిలించి విక్రయించారు.

పశువుల దొంగతనాలను అరికట్టడానికి పోలీసు సూపరింటెండెంట్ శ్రీ శ్రీనివాసన్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.

నెహ్రూతో సాదిక్ సమాలోచనలు

న్యూఢిల్లీ, మే 20 (పి. టి. ఐ.)

కాశ్మీర్ ప్రధాని శ్రీ సాదిక్ నిన్న ప్రధాని నెహ్రూను కలుసుకుని 75నిమిషాలసేపు మాట్లాడారు.

ముఖ్యమైన ప్రతిరేవు ప్రాంతంలో నూనెశుద్ధి కర్మాగార నిర్మాణం

కేంద్ర ప్రభుత్వం యోచన

న్యూఢిల్లీ, మే 20

మద్రాసు, హాల్డియాలో నూనె శుద్ధి కర్మాగారాల నిర్మాణం లోగడ నిర్ణయించిన కార్యక్రమం ప్రకారం సాగుతున్నది. మద్రాసులో నూనెశుద్ధి కర్మాగారంకోసం స్థలనిర్ణయం జరిగింది హాల్డియా కర్మాగారానికిగాను పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం స్థలం సేకరించే ప్రయత్నం చేస్తున్నది.

బొంబాయిలోని ప్రైవేట్ నూనె శుద్ధి కర్మాగారాల విస్తరణకు ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు.

ముఖ్యమైన ప్రతి రేవు పట్టణంలో శుద్ధి కర్మాగారాలను నెలకొల్పితే మాసు శుద్ధితోపాటు ఉత్పత్తి బాగల వస్తువులను పరిసర ప్రాంతాలలో అమ్ముకానికి ఏర్పాట్లు చేయవచ్చునని ప్రభుత్వం భావిస్తున్నది.

ఇప్పుడు ప్రైవేట్ నూనె శుద్ధికర్మాగారాలు ఉన్న ప్రాంతాలలో పెట్టి విస్తరణకు అనుమతించవలసిన అవసరం లేదనీ, ఆ ప్రాంతాలలో అవసరమైన మేరకు ప్రైవేట్ శుద్ధి కర్మాగారాలు ఇదివరకే ఉత్పత్తిని చేస్తున్నవనీ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు వివరించారు. సుదూర ప్రాంతాలకు అవసరమైన సరకులను కూడా ప్రైవేట్ నూనె శుద్ధి కర్మాగారాలే ఉత్పత్తి చేయాలంటే రవాణా సంబంధమైన చిక్కులు వస్తాయని ఆయన వివరించారు.

పెట్రోల్ మనకు సమృద్ధిగా ఉన్నదని, అయితే మొదటి రకం డీజిల్ ఆయిల్, కిరోసిన్ కొరతగా ఉన్నవనీ, గత సంవత్సరం నూరుకోట్ల రూపాయల మేరకు పెట్రోలియం మొదలైన సరకులను దిగుమతి చేసుకోవటం జరిగింది.

సిమెంటు పరిశ్రమ అభివృద్ధికి కార్పొరేషన్

న్యూఢిల్లీ, మే 20

భారత ప్రభుత్వం సిమెంటు పరిశ్రమ యొక్క అభివృద్ధిని లక్షించి ఒక కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ప్రభుత్వ యాజమాన్యం క్రింద ఈ కార్పొరేషన్ నిర్వహణ కొనసాగుతుంది.

ఈ కార్పొరేషన్ స్థాపనకు గల రెండు ప్రధాన లక్ష్యాలలో సర్వే, పరిశోధనల నిర్వహణ, ప్రస్తుతం దేశంలో కొనవడియున్న సిమెంట్ గ్రేడ్ సున్నపురాయి ఉత్పత్తిని ఏర్పాటు చేయటం కలిసిఉన్నాయి.

నాలుగవ ప్రణాళికా కాలంలో సిమెంటు ఉత్పత్తి లక్ష్యాలను సాధించటానికి ప్రభుత్వ యాజమాన్యంక్రింద నిర్వహించబడే సంస్థలలో ఉత్పత్తి స్థాయిని పెంపొందించటం ఈ కార్పొరేషన్ ఆశయాలలో ద్వితీయ స్థానం వహిస్తుంది.

ప్రైవేటు రంగంలో కూడా సిమెంటు పరిశ్రమను అభివృద్ధి చేయటానికి కార్పొరేషన్ కృషి చేస్తుంది. ప్రభుత్వ యాజమాన్యంక్రింద నిర్వహించబడే పరిశ్రమలలో సిమెంటు పరిశ్రమాభివృద్ధికి దోహదం కలిగించటం మాత్రమేగాక, ఈ పరిశ్రమకు వ్యక్తుల వద్ద నుండి పెట్టుబడిని సమకూర్చటానికి కూడా ఈ కార్పొరేషన్ కృషిచేస్తుంది.

లావోస్ పర్యవేక్షణ దళం నుండి పోలండ్ నిష్క్రమణ

వార్సా, మే 20 (ఎ.ఎఫ్.పి)

లావోస్ అంతర్జాతీయ పర్యవేక్షణ దళం కార్యకలాపాల నుండి కొంతకాలం తప్పుకొంటున్నట్టు పోలండ్ విదేశాంగ మంత్రి బ్రిటన్, ఇండియా, రష్యా, కెనడా రాయబారులకు తెలియచేశారు.

దళం కార్యకలాపాలను గురించి చర్చించడానికి గాను లావోస్ లో పర్యవేక్షణ దళ సభ్యుడుగా ఉన్న పోలండ్ ప్రతినిధిని పిలిపిస్తున్నట్టుకూడా విదేశాంగ మంత్రి తెలియచేశారు.

చైనీస్ సైనికులకు మావో బోధనలు

సంతోషపోసే ఉద్యమం

న్యూఢిల్లి, మే 20 (పి టి ఐ.)

చైనాలో సైనికులకు రాజకీయ సిద్ధాంతాలు మారిపోయాడానికి పెద్ద ఉద్యమం కొనసాగుతున్నదని చైనీస్ పత్రికలలో పడినఒక వార్త ఎల్లతెలుస్తుంది. కొంతకాలంగా చైనీస్ కమ్యూనిస్టు పార్టీ నాయకులకు, సేనాధ్యక్షులకు మధ్య ఎవరు గొప్ప అనే విషయంలో పేచీ వచ్చింది. సైన్యం పార్టీకి లోబడి ఉండాలా అవసరంలేదాఅన్నది సమస్య. సైనికులందరికీ మావో భావాలనుమారిపోస్తే అప్పుడు ఇట్టి సమస్య ఉత్పన్నం కాదనిరాజకీయ నాయకులు నిశ్చయించారు. "విప్లవంకోసం, మారుతున్న ప్రపంచంకోసం" సైనికులందరూ మావో భావాలను తెలుసుకొని తదనుగుణంగా నడుచుకోవాలని నిశ్చయించారు

మావో బోధనలు చదవవలసి దిగా "పీపుల్స్ డైలీ" ఇటీవల సైనికులను ఉద్బోధిస్తూ సంపాదకీయం వ్రాసింది.

"జ్ఞానరహిత స్థితినుండి జ్ఞానస్థితికి రావడానికి, అసంపూర్ణ జ్ఞానస్థితి నుండి సంపూర్ణజ్ఞానస్థితికి రావడానికి" మావో బోధనలు చదవాలని, కార్మిక వివవ యోధులుగా రూపొందాలని "పీపుల్స్ డైలీ" ప్రబోధించింది.

పాథెట్ లావో దళాలతో పోరాటంలో తటస్థ వర్గానికి తీవ్ర నష్టాలు

వియన్ సైన్, మే 20

జార్ స్మైదాన్ సమీపంలో లావోస్ తటస్థ సేనల కమాండర్ జనరల్ కాంగ్ లీ నూతన ప్రధాన కేంద్రానికి సుమారు రెండు మైళ్ళ దూరంలో పాథెట్ లావో సైనిక దళాలు ఉన్నాయనీ, ఏ సమయంలోనైనా అవి దాడి జరుపవచ్చునని పశ్చిమ రాజ్యాల సైనిక అధికారి నిన్న యిక్కడ చెప్పారు.

జనరల్ కాంగ్ లీ లొంగిపోవడానికి, పాథెట్ లావో మొన్నటివరకు గడువు నిచ్చిందని తెలుస్తోంది.

జార్ స్మైదానంనుండితిరోగమిస్తున్నప్పుడు తటస్థ సైన్యాలు, 300 మంది మరణించిన, గాయపడిన, సైనికులను అక్కడే వదలివేసి వచ్చాయని జాన్ కాంగ్ నుండి తిరిగి వచ్చిన పశ్చిమ సైనికాధికారి చెప్పారు.

తటస్థ సైన్యాలకు చెందిన రెరష్యన్ టాంకర్లు కూడా ధ్వంసమైనాయి.

తటస్థ సేనలు తిరోగమిస్తున్నప్పుడు వారి ఫిరంగుల దళం పూర్తిగా ధ్వంసమైందని ఆ అధికారి చెప్పారు.

తటస్థ దళాలను వదలిపెట్ట, పాథెట్ లావో సేనలలోకి పారిపోయినవారి సంఖ్య చాలా స్వల్పమేనని పశ్చిమ వర్గాల ద్వారా తెలుస్తోంది. రెండు పేరాట్రూప్ దళాలు, తమ కమాండర్లతో సహా తటస్థ సైనిక దళాలను వదలిపెట్టి పాథెట్ లావో దళాలలో చేరాయని పాథెట్ లావో రేడియో ప్రసారం చేసింది.

జాన్ కాంగ్ దగ్గర రెండు పదాతి దళాలను మోహరించాలని జనరల్ కాంగ్ లీ యోచిస్తున్నట్టు ఆయన చెప్పారు.

జార్ స్మైదానంలో సైనిక పరిస్థితి దారుణంగాఉన్నదనిజార్ స్మైదానానికి 15 మైళ్ళలో గల మాగ్ఖేడ్ నుండి యిక్కడకు వచ్చిన ఒక తటస్థ సైనిక దళాల అధికారి చెప్పారు.

వివాహాది శుభ కార్యాలకు ఇప్పుడే వచ్చాయి

* చేనేత చీరలు * బ్లౌజు పీసులు
* స్త్రీలకు కావలసిన ఇతర వస్త్రాలు
* వులన్, రేయాన్ — సైజు కట్ పీసులు

ప్రకాష్ క్లాత్ స్టోర్

స్టేషన్ రోడ్, నాంపల్లి, హైదరాబాద్, ఫోన్ : 34686

(BAP)

పంచాంగం

గురువారం
21-5-1964

శ్రీక్రోధి సంవత్సర వైశాఖ శుద్ధ దశమి ఉదయము 6-10 వరకు ఉత్తర వర్జ్యం 12-36 వరకు. వర్జ్యం రాత్రి 1-36 మొదలు 11-19 వరకు దుర్ముహూర్తం రాత్రి 10-48 నుండి 12-36 వరకు.

వ్యాపారస్తులకు: వెండి బంగారాలు నిలకడ పత్తి నూలు తేజీ. నూనెలు తేజీ. చక్కెర కర్పూరం తేజీ

రైతులకు: పశువులు ఒంటిగంట వరకు మరణ యోగ ముండుటచే ఊరికే ఉండటం మంచిది మధ్యాహ్నం కోతలకు, పశువృద్ధి అనుకూలము

మంచి చెడ్డలు:-అధికారులను కలుసుకొనుటకు సంఘ రాజకీయాలకు, కాంట్రాక్టులకు అగ్రిమెంట్లకు శుభకార్య నిర్ణయాలకు, సంగీత సాహిత్యాలకు నూతనవిషయములకు అనుకూలం

అదృష్ట సంఖ్యలు:-3-1-6

ఆంధ్రభూమి

గురువారం. 21 మే 1964

అభాగ్య శరణార్థులు: వివిధ వర్గాల కర్తవ్యం

క్రిస్సాలోని తిరువెల్లి రైల్వే స్టేషను వద్ద శరణార్థుల గుంపుపై పోలీసు కాల్పులు జరపవలసిన అగత్యానికి మౌనంగా బాధపడడం తప్ప ఎవరు చేయగలిగింది ఏమీ లేదు. ఆ పరిస్థితిని కల్పించినది శరణార్థులే కావచ్చు. తిరువెల్లి పునరావాస శిబిరం నుండి పారిపోయి వచ్చి, బెంగాల్ వెళ్లే రైళ్ల కోసం ఎదురు చూస్తూ ప్లాట్ ఫారమ్‌పై కూర్చున్నారట. రైలుపట్టాలకు అడ్డంపడ్డారు. వెనక్కు మళ్లించే ప్రయత్నం పోలీసులు చేసే సరికి ఉద్రేకం తెచ్చుకుని దౌర్జన్య కాండకు దిగారు. రాళ్ళు వగైరా విసిరి పోలీసులను గాయపరచారు. ఫలితం తుపాకి కాల్పులు. ఇద్దరు గురు శరణార్థులు మరణించారు ఎనమండుగురు గాయపడ్డారు.

శరణార్థులు చేసినది నేరమే; సందేహం లేదు. "బిచ్చగాళ్లకు యిష్టాయిష్టాలుండడానికి వీలేదు." అని ఆంగ్లంలో సామెత. నిస్సహాయులైన శరణార్థులు కూడా అంతే. తిరువెల్లి శరణార్థులకు లఘు పరిశ్రమలలో వృత్తి చూపించారట. వాళ్లు వ్యవసాయ భూముల్ని కోరుకున్నారట. దయాధర్మం కొద్దీ ప్రభుత్వం చేస్తున్న సహాయాన్ని స్వీకరించి అదే పదివేలనుకుని సర్దుకోవాలి గాని వేరే కోరికలు వెలిబుచ్చితే ఎలాగ? నిర్భాగ్య నిరాశ్రయులకు కోరికలుండ వచ్చా?

కేంద్ర ప్రభుత్వంపై శరణార్థుల అదనపు భారం వచ్చి పడింది. అవకాశం ఉన్నంతవరకూ ప్రభుత్వం ఏదో చేస్తున్నది. కేవలం శరణార్థుల పునరావాసం కోసం మహావీరత్యాగిని మంత్రిగా నియమించారు. అంతవరకూ బాగానే ఉంది. కాని—యిక్కడికి వచ్చాక మానసికంగా వాళ్ళనుకొంత సేద తీర్చడానికి నరక యాతనలనుండి బైటపడిన వారి మనస్సులకు కొంత ఊరటా. స్వాస్థ్యం, కలిగించడానికి అవసరమైన ఏర్పాట్ల గురించి కూడా ప్రభుత్వం ఆలోచిస్తే బాగుండును.

శరణార్థులు మామూలు మనుషులు కారు. భయంకరమైన బాధల నుండి తప్పించుకుని ప్రాణాలు గుప్పెటలో పెట్టుకుని యిక్కడికి వచ్చారు. అంగులో అత్యధికులు సామాన్య శ్రామిక జనం. వాళ్ళకు రాజకీయ పరిణామాలు అర్థం కావు. తాము పుట్టి పెరిగిన గడ్డను విధిలేక వదిలి వచ్చారు. హింసకు గురయ్యారు. బహుశా చాలా మంది కుటుంబాలలో ఆప్తుల్ని కోల్పోయారు ఇంకా జీవి తేచ్ఛ మిగిలి ఉంది కనుక యిక్కడికి తరలి వచ్చారు సాటివారు తమను ఆదుకుంటారనిఆశ;బాధా ర్పదష్టులై హృదయాలంగా చూస్తున్నారు. కొత్త పరిసరాలు; కొత్త మనుషులు భవిష్యత్తు చూడబోతే అంధకారం.

అటువంటి అభాగ్యుల మనస్సులు ఎలా ఉంటాయి? వాళ్ళు నేరస్తులు కారు. కూరవిధి చేతి కీలుబొమ్మలు. ఇక్కడికి వచ్చారు తమ గోడు చెప్పుకుందామన్నా వాళ్ళభాష తిరువెల్లిలోగాని మన నాగార్జునసాగరం వద్దగాని అర్థం కాదు అందువల్ల ఉద్రేకాలు పట్టలేక అప్పుడప్పుడు అదుపు తప్పి ప్రవర్తించవచ్చు అటువంటపుడు కరుణతో సానుభూతితో వాళ్ళను దారికి తీసుకు వచ్చే ప్రయత్నాలు చేయడం మానవత్వం కాదా? ఇక్కడ కూడా తుపాకులు పేల్చితే ఏముంది-నల్లులవలె చచ్చిపోతారు. బాధలూ, పరాభవాలూ, చిత్రహింసలూ మానభంగాలూ ఆఖరికి చావులూ—అన్నీ వాళ్ళ కలవాటే.

శరణార్థులకు కూడా గుడ్డా యిచ్చి శిబిరాలలో చేర్చడం ఒక్కటే చాలదు. భౌతికంగా పునరావాసం ఎంత అవసరమో మానసికంగా పునరావాసం కూడా అంతే అవసరం. వాళ్ళలోని ఉద్రేకాలను పోగొట్టి కొత్త జీవితానికి అలవాటు పడేట్లు చేయాలంటే, నిపుణులైన సాంఘిక సంక్షేమ కార్యకర్తలకు ఆ పని అప్పగించాలి వాళ్ళ మాతృభాష తెలిసి, వాళ్ల కష్టసుఖాలను అర్థం చేసుకోగలిగి వాళ్లతో కలిసి మెలిసి తిరిగే సాంఘిక సంక్షేమ కార్యకర్తల అవసరంఎంతైనా ఉంది. ప్రతి శిబిరంలోనూ అటువంటి వాళ్ళు కొందరుండాలి. కొత్త వాతావరణానికి వృత్తులకూ అలవాటు పడి కొత్తగా జీవితాన్ని నిర్మించుకోవడం తప్ప మరొక గత్యంతరం లేదని వాళ్ళు గ్రహించేటట్లు సానుభూతితో చెప్పగలిగే సంఘసేవాపరులు రంగంలోకి దిగిననాడు, ఉద్రేకాలు తగ్గుతాయి. విధికి తలవంచి బాధల్ని క్రమంగా మరిచిపోతారు మొదటి కర్తవ్యం వాళ్ళలో ద్వేషాన్ని పోగొట్టడం; మానసికంగా స్వస్థత చేకూర్చడం. ఏ రామకృష్ణా మిషన్ వంటివారో ఆ కార్యక్రమానికి పూనుకుంటే సత్ఫలితాలు వస్తాయి.

ఈ "సైకలాజికల్" అవసరాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించినట్లు లేదు. కాందిశీకుల పునరావాసం అంటే కేవలం ఆర్థికంగా నేఆలోచిస్తున్నారు. ఇన్ని లక్షల రూపాయిలు మంజూరు చేశామని, యిన్ని పునరావాస కేంద్రాలు నెలకొల్పామనీచెపుతున్నారే గాని, అందులో యిమిడి ఉన్న మానవత్వపు సమస్యను ఆలోచించడం లేదు! ఒక్క ప్రభుత్వమే కాదు, సంఘంలోని బాధ్యతాయుతమైన వర్గాలు,సంఘసేవా సంస్థలు-ఏలనో నిర్లిప్తంగా ఉన్నాయి. బహుశా ప్రభుత్వ వైఖరి కొంత కారణం కావచ్చు. శరణార్థుల సమస్య గురించి ప్రభుత్వం ప్రజలకేమీ చెప్పడం లేదు; ప్రచారం అంతకన్నా లేదు ఎలా చేస్తే ప్రజలలో ఉద్రేకం వస్తుందేమోనని భయం కావచ్చు. కాని. యిది రాజకీయసమస్య కాదనీ మానవత్వపు సమస్య అనీ చెప్పే పద్ధతిలో చెపితే, సంఘం యొక్క అంతరాత్మ మేల్కొంటుంది జాతి మత కుల వివక్షతలు లేకుండా అన్ని వర్గాల వారూ శరణార్థులకు సహాయం చేయవలసి ఉంది అటువంటిప్రబోధాన్ని చేయడం ప్రభుత్వ కర్తవ్యం. ఇక్కడి మైనారిటీ వర్గాలు తమంతటతాముగా ముందుకు వచ్చి తమ సానుభూతి సహాయాలను చేయాలి.

శ్రీమతి లీలావతీమున్షీ యిటీవల బాధపడుతూచేసిన ప్రకటనలో పేర్కొన్నట్టు ఇండియాలోని మైనారిటీల గురించి అంత శ్రద్ధ చూపే పాశ్చాత్య ప్రజాస్వామ్య దేశాలు, పాకిస్తాన్ నుండి తరలివస్తున్నలక్షలాది హిందూ శరణార్థులకు వీసమెత్తు సహాయం చేయకపోగా వక్రత్తు సానుభూతినికూడా ప్రకటించలేదు. వాళ్ళ "మానవత్వపు ఆదర్శాలు" రాజకీయ ప్రయోజనాలను బట్టి మారుతూ ఉంటాయి అంతర్జాతీయ అవినీతి విలువలు అలా ఉన్నాయి. అంచేత భారతీయులఅంతరాత్మలైనా మేల్కొంటే, అభాగ్య శరణార్థులకు కొంత ఊరట లభిస్తుంది దుఃఖానికి బాధలకూ మతం అనేది లేదు. అదిగ్రహించడమే 'సెక్యులర్' దేశంలోప్రతిపౌరుడికర్తవ్యం.

కాశ్మీర్‌లో పెబిసైట్ ప్రసక్తి లేదని కృష్ణమీనన్ ఉద్ఘాటన

కాలికట్, మే 20

కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరిగే ప్రసక్తి లేనేలేదని మాజీ రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

ఇక్కడ జరిగిన ఒకబహిరంగ సభలో శ్రీ మీనన్ పైవిధంగా అన్నారు.

కాశ్మీర్ ఇండియాలో విలీనం కావడం ఏనాడో జరిగినదనీ ఇప్పుడా సమస్యను తిరగతోడటం జరిగేది కాదని ఆయన అన్నాయ.

విజయవాడలో సినీ కళాకారుల నాటక ప్రదర్శనాలు ఏర్పాటు

విజయవాడ, మే 20

స్థానిక వెలిదండ్ల హనుమంత రాయ గ్రంథాలయ కార్యవర్గ సమావేశం శ్రీ ఉత్తిరిక జగన్మోహనరావు అధ్యక్షత గత మంగళవారం నాడు జరిగింది.

గ్రంథాలయ భవన నిర్మాణ నిధి సహాయార్థం నాటక ప్రదర్శనాలను యిచ్చేందుకు అంగీకరించిన సినీనటీనటులను అభినందిస్తూ తీర్మానించారు.

ఈ నెల 24 వ తేదీన శ్రీ రేలంగి వెంకట్రామయ్య, శ్రీమతి గిరిజ, బృందం వారు 'దొంగాటకం' నాటకను 'చింతామణి' నాటకాన్ని ప్రదర్శిస్తారు.

31 వ తేదీన శ్రీ రఘురామయ్య, ఆదోనిలక్ష్మి బృందం వారిచే "శ్రీ కృష్ణ తులాభారం" నాటకం ప్రదర్శించబడుతుంది.

శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు గారి లలిత సంగీత కచేరిని కూడా ఏర్పాటు చేశారు.

పై ప్రదర్శనలను నిర్వహించేందుకు అందుకు అవసరమైన సన్నాహాలు చేసేందుకు శ్రీ జి.వి.ఎస్ శాస్త్రి కన్వీనరుగా ఒక సన్నాహక సంఘాన్ని నియమించారు.

భవన నిర్మాణ నిధికి ఈ క్రింది దాతలు తమ విరాళాలను ప్రకటించారు:—కుమారి జమున-రు, 3001; రాజ్యం ప్రొడక్షన్స్-రు. 2500; రాజరాజేశ్వరి ఫిలిం కంపెనీ-రు. 1116; శ్రీ వి. హెచ్. కళావత (భారత ఆటోమొబైల్స్)-రు. 116. ప్రఖ్యాత సినీ హాస్యనటి శ్రీమతి సూర్యకాంతం కృషితో విరాళాలు ప్రకటించిన దాతలు:—అనుపమ ఫిలిమ్స్-రు 150.; పద్మశ్రీ ప్రొడక్షన్స్-రు 1116; ప్రసాద్ ఆర్ట్ ప్రొడక్షన్స్-రు. 1004; డి. వి. ఎస్. ప్రొడక్షన్స్-రు, 1000; చందమామాఫిలిమ్స్-రు, 1000;జగపతి పిక్చర్స్-రు 1000; శ్రీ పి.వి.చలపతి రావు-రు, 1004.

రాజకీయ పర్యావలోకనం

ధరల పెరుగుదల అరికట్టడానికి పథకం

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి తిరువనంతపురంలో దక్షిణ జోనల్ కౌన్సిల్ సమావేశం నుండి తిరిగివచ్చిన తరువాత ప్రజలను ఆందోళన పరుస్తున్న ధరల పెరుగుదల, ప్రభుత్వ సిబ్బందిలో అవినీతి సమస్యలపై కొన్ని అభిప్రాయాలను వెలిబుచ్చారు ఈ అభిప్రాయాలు జోనల్ కౌన్సిల్ సమావేశంలో దక్షిణరాష్ట్రాల ముఖ్యమంత్రులు సంప్రతింపులు జరిపిన తరువాత చెప్పినవి కాబట్టి వాటిని అనుసరించి ప్రభుత్వం త్వరలో సమగ్రమయిన చర్య తీసుకొంటారని అనుకోవచ్చు

ధరల పెరుగుదల అరికట్టడానికి రాష్ట్రంలో 10 లక్షలమంది పట్టణ వాస్తవ్యులకు లాభకరంగా ఉండేవిధంగా పథకం రూపొందింపబడుతుందని ఆయన అన్నారు ఆ పథకం వివరాలు తెలుపకపోయినా ఆయా పట్టణాలలో ప్రజలకు అవసరమయిన ఆహార ధాన్యాలు ఇతర వస్తువులు సరసమయిన ధరలకు సరఫరా చేయటకు సహకార వినియోగదారుల సంఘాలను ఏర్పాటు చేయడం ఒక విషయంగాఉటుందని అనుకోవచ్చు

సహకార సంస్థలలో లోపాలు

సహకారస్టోర్సు ద్వారా సరసమయిన ధరలకు సకాలంలో అవసరవస్తువుల సరఫరా ఏర్పాటు చేయడం కొత్త పథకం కాపోయినా ఇంతవరకు అది పెద్దఎత్తున ఆచరణలో పెట్టబడి ఉండలేదు. జిల్లా ముఖ్యపట్టణాలలో రాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల ఉపయోగం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ఇట్టి సంస్థలు పటిష్ఠంగా పనిచేస్తున్నట్లు తెలుస్తుంది కాని ఆ రకమయిన మరికొన్ని సహకారస్టోర్సు సంస్థలవల్ల వాటి సభ్యులకుగాని, ప్రజలకుగాని ఎట్టి లాభం చేకూరడం లేదన్న విషయం కూడా నిజమే

ఈ సంస్థలు జయప్రదంగా నిర్వహింపబడాలంటే వాటికి గ్రామాలలోని ఉత్పత్తిదారుల సహకార సంఘాలతో, టోకు సహకార సంస్థలతో సంబంధం ఏర్పాటుచేసి ఆహారధాన్యాలు ఇతర వస్తువులు కనీస ధరలకు వాటిని అందుబాటులో ఉండే ఏర్పాట్లు చేయడం ప్రధాన విషయం. ఈ పథకం జయప్రదం కావడానికి కొన్ని గ్యారంటీలకు కేంద్రంగా ఒక కొనుగోలు సహకార సంఘం ఏర్పాటు కావాలి. అటుపైన ఆయా పట్టణాలలో వినియోగదారుల సహకార సంఘాలు ఏర్పాటు కావాలి ఆహారధాన్యాలే కాకుండా పప్పులు ఇతర అత్యవసర వస్తువులు కూడా ఆయా సంస్థలద్వారా నిర్ణయింపబడిన ధరలకు నిరంతరాయంగా సరఫరా అవుతూ ఉండాలి

ప్రజాసేవా దృష్టి అవసరం

అన్నిటికంటె ముఖ్యంగా వినియోగదారుల సహకార స్టోర్సు సంస్థలు ఎవరో కొంతమంది సభ్యుల లాభం కొరకు కాకుండా సభ్యులు అందరి లాభంకొరకు పటిష్ఠంగా నిర్వహింపబడేటట్లు కట్టుదిట్టాలు చేయవలసి ఉంది

ఈపథకం కాగితంమీద నిర్ణయించడం తేలికగా కన్పించినా దాని ఆచరణ నిర్వహణ అంత తేలిక కాదని అనుభవం

సి. వి. హెచ్. రావు

వల్ల తెలుస్తుంది ప్రభుత్వ పర్యవేక్షణ క్రింద ప్రజాసేవా నిరతులయిన వారి యాజమాన్యంక్రింద దానిని నిర్వహించినట్లయితే ఈ పథకంవల్ల ఎంతయిన ప్రయోజనం కన్పించవచ్చు లాభాలు సంపాదించడంకంటె ప్రజల అవసరాలు తీర్చడం యీ సంస్థల ముఖ్యబాధ్యత అని వాటి నిర్వాహకులు గ్రహించాలి

అవినీతి నిర్మూలనకు మార్గం

శ్రీ బ్రహ్మానంద రెడ్డి చెప్పిన రెండవ విషయం అవినీతి నిర్మూలనకు సంబంధించింది. ప్రతి రాష్ట్రంలోను ప్రభుత్వ శాఖ నొకదానిని. కొంతమంది అధికార్లను నియమించడం వల్ల ప్రజల్లు పాతుకుని ఉన్న అవినీతి దానంతట అది పటాపంచలై పోతుందని తలచటం పొరపాటు. దీర్ఘ కాలపు రోగాలు ఘనమైన మందులతో కాని నయమవవు

ప్రభుత్వోద్యోగులలో ప్రభుత్వ శాఖలలో అవినీతి అనేక రూపాలుగా అనేక రకాలుగా పెరిగి పోవడంలో లంచగొండి తనానికి అలవాటు పడ్డ ఉద్యోగులు తమ తప్పును కప్పిపుచ్చడానికి, ఏదయినా అభియోగం వచ్చినప్పుడు దాని నుండి తప్పించుకొనడానికి అనేక మార్గాలు మొదలే నిర్ణయించుకొన్నవారై ఉంటారు అటుతరువాత ఇప్పుడు ఆచరణలో ఉన్నరూలు, చట్ట నిబంధనలు తప్పుచేసినవారు అభియోగ ఫలితాల నుండి తప్పించుకోడానికి అనుకూలంగా ఉన్నాయి.

అవినీతి నిర్మూలన త్వరలో సాధించాలంటే ఇప్పుడు అమలులో ఉన్న కొన్ని నిబంధనలు, సాక్ష్య చట్టం సవరించ వలసిన అవసరం ఉంది అని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు అయితే ప్రభుత్వం తాము చేసిన నిబంధనలను తాము మార్చుటకు ఎందుకు పెంటనే పూనుకోరాదనే ప్రశ్న ఉంది చట్టంలోను నిబంధనలలోను మార్పుచేయడం కేంద్ర ప్రభుత్వం పాదిత—కాన వారు ఆ చర్యకు వెంటనే పూనుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించినంతవరకు స్వయం నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం మార్చవచ్చు. ఏదయినా దక్షిణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు అందరు అవినీతి నిర్మూలనకు బద్ధ కంకణులై ఉన్నారని తెలుసుకోవడం సంతోషానికి కారణమయింది

చేనేత పరిశ్రమ సమస్యలు

మన రాష్ట్రంలో చేనేత పరిశ్రమ కుటీర పరిశ్రమగా ఎక్కువగాఅభివృద్ధి పొందింది కొన్నికాలం బలహీనతకు ముఖ్యంగా దోవతులు, చీరలు ఉన్న అవసరాల్ని తీర్చడమే కాకుండా కొన్ని లక్షల కుటుంబాలకు ఈ పరిశ్రమ జీవనోపాధిగా ఉంది ఇతర దేశాలకు కూడా మన రాష్ట్రంలో తయారయిన చేనేత వస్త్రాలు ఎగుమతి చేయబడి విదేశీ మారకం సంపాదనకు ఇది మార్గదర్శకమవుతోంది

చేనేత పరిశ్రమ పురాతన పరిశ్రమ ఐనప్పటికీ దానికి సంబంధించిన కొన్ని సమస్యలు పరిష్కారం అవకుండా అలా ఉంటూనే ఉన్నాయి. వీటిలో ముఖ్యమయినవి- తయారయిన చేనేత బట్టల అమ్మకానికి తగినన్ని, అవసరమైనన్ని సదుపాయాలు లేకపోవడం, చేనేత సహకార సంఘాలలో సభ్యులుగా ఉన్నవారికి (చేరనివారికి కూడా) తమ వృత్తిని అభివృద్ధి చేసుకొనేందుకు తగినంత ధనసహాయం అభిచకపోవడం సహకార సంఘాలలో సభ్యులుగా లేని

(మిగతా 8 వ పేజీలో)

ఎడారిప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే రాజస్థాన్ కాలువ

ఈనాటి రాజస్థాన్ ఎడారి ప్రాంతం కొన్ని శతాబ్దాల క్రిందట అనేక నదులతో మహోజ్జ్వలమైనసాగరికతతో విరాజిల్లుతూ వుండేది.

ఈనాడు ఆ ప్రాంతం మలమల మాడే ఇసుకతో, నాగరికతను సమూలంగా పెకలించివేసే గాలులతో నిండివున్నది. ఇసుక తిప్పలు, కుంచించుకు పోయిన పొదలుగల యీ ప్రాంతంలో నీళ్ళ కోసం తపించి పోవల్సిందే.

ఆ ప్రాంతంలో ప్రజలు చెదురు మదురుగా నివసిస్తున్న మాట నిజమే. అయితే వారు నీటి కోసం వర్షాల మీదే ఆధారపడి వుంటున్నారు. కొన్ని చోట్ల సాలుకు ఏడు సెంటి మీటర్ల వర్షం మాత్రం పడుతుంది మరొక చోటుకు వెళ్ళడానికి లేకగత్యంతరం లేక అక్కడనివసిస్తున్న ప్రజలు అక్కడ పడే వాననీటిని జాగ్రత్తచేసి వుపయోగించుకుంటున్నారు.

కొన్ని దశాబ్దాల క్రిందట సింధునది నుంచి ఈ ఎడారికి నీరు సరఫరా చేయాలని సూచనలు చేయబడ్డాయి. భారత విభజనానంతరం పంజాబులోని సేద్యపు నీటి వనరులుగల ప్రాంతం పాకిస్తాన్ భాగం పాకిస్తాన్‌కు వెళ్లినందున ప్రత్యామ్నాయ ఏర్పాట్లు అవసరమైనాయి. పాకిస్తాన్‌తో భారతదేశం సింధునదీజలాల పంపిణీ విషయంలో చేసుకున్న ఒప్పందం మేరకు సట్లెజ్‌నదీ జలాలపై భారత దేశానికి పూర్తి హక్కు లభించింది. సట్లెజ్ నదీజలాలను ఈ ఎడారి ప్రాంతానికి తీసుకురావాలని మరొక సూచన చేయబడింది.

పంజాబులోని హరికానుంచి 426 మైళ్ళ పొడవుగల కాలువను ఈ ఎడారి గుండా త్రవ్వి జైసల్మేర్ వరకూ నీటిని సరఫరా చేసి 50 లక్షల ఎకరాల భూమికి సేద్యపు నీటి వనరులు కల్పించాలని తలపెట్టబడింది.

1928 లో నిర్మించిన గంగా కాలువ 626 లక్షల ఎకరాల సేద్యపు భూమికి నీటి వనరులు కల్పించింది.

ప్రణాళిక రచనా సంఘం ఆమోదంతో, రాజస్థాన్ ప్రభుత్వం మంజూరుతో రాజస్థాన్ కాలువ ప్రాజెక్టుకు 1958 మార్చి 31వ తేదీన కీ.శే.గోవింద వల్లభ్‌పంత్ ప్రారంభోత్సవం చేశారు 138.7కోట్ల రూపాయలవ్యయంతో ఈ ప్రాజెక్టు నిర్మాణం తలపెట్టారు నిర్మాణం ఆవరించుకుని వుండే ఎడారిప్రాంతం మట్టి త్రవ్వకం యంత్రాల చప్పుళ్ళతో మార్మోగిపోసాగింది. రాజస్థాన్ చరిత్రలో కొత్త శకం ప్రారంభమైనది. రాజస్థాన్ కాలువమొత్తం పొడవు 426 మైళ్లు. కాలువకు రెండువైపులా పెంకులతో అంచులు నిర్మిస్తున్నారు. ఉపకాలువలు, పిల్లకాలువల మొత్తం పొడవు 4 000 మైళ్ళవరకూ ఉంటుంది. పంటకాలువల పొడవు మొత్తం 40,000 మైళ్ళదాకా వుంటుంది.

ఈ ప్రాజెక్టు నిర్మాణం కడు సాహసంతో కూడినట్టిది. నీటి చుక్క లభించని అనావృష్టి ప్రాంతమైన ఈ ఎడారి గుండా కాలువ నిర్మాణం కొనసాగవల్సివుంది. శీతోష్ణస్థితి చూడలేతి శీతాకాలంలో గడ్డకట్టుకు పోయే చలి, వేసవిలో 1240 ఉష్ణం వుంటుంది. రోడ్లు లేవు, యంత్ర పరికరాలు భారీ ట్రక్కులలో వేసి తీసుకు వెళ్లాలి.

ఈ కాలువ నిర్మాణాన్ని రెండు దశలలో పూర్తి చేయాలని తలపెట్టాయి. మొదట దశలో రాజస్థాన్ ఫీడర్ కాలువ (దీని నిడివి పంజాబులో 111 మైళ్లూ రాజస్థాన్‌లో 28 మైళ్లూను) పెద్ద కాలువలో 122 వ మైలు వరకును పని పూర్తవుతుంది. 1966-70 నాటికి తొలి దశలో పని పూర్తవుతుందని అంచనా. రెండవ దశలో పెద్ద కాలువ త్రవ్వకం పక్క కాలువల త్రవ్వకం పూర్తి అవుతుంది. మొత్తం మీద యీ కాలువ త్రవ్వకం పని 1977-78నాటికి పూర్తవుతుంది.

సంతృప్తికరమైన పురోగతి

అప్పుడే పంజాబులోని ఫీడర్ కాలువ పూర్తిగానూ, రాజస్థాన్‌లోని ఫీడర్ కాలువలో 28 మైళ్ళ నిడివి వరకునూ త్రవ్వే పని యించుమించు పూర్తయింది. పెద్ద కాలువలో 17వ మైలు వరకూ త్రవ్వకం పని పూర్తయింది. రవాట్యార్, పౌరంగ్ దేశర్ పిల్ల కాలువల, సూరత్‌గఢ్ కాలువ త్రవ్వకం కూడా పూర్తయింది ఇప్పుడు పెద్ద కాలువ త్రవ్వకం పని 17వ మైలు నుంచి 38వ మైలు వరకూ సాగుతోంది.

కాలువ త్రవ్వకం పని దశలవారిగా సాగుతోంది. ఒక్కొక్క దశలో త్రవ్వకం పని పూర్తికాగానే, కాలువలోకి నీటిని పంపుతూ, తరువాత దశలో పని నిర్వహిస్తున్నారు మొదటిసారిగా ఈకాలువలోకి 1961 అక్టోబర్ 11వ తేదీని నీటిని వదిలారు. 1964 జూలైలో సూరత్‌గఢ్ కాలువలోకి నీటిని వదులుతారు.

అనేక శతాబ్దాలుగా నీటి కోసం తపించి పోయిన రాజస్థాన్ గడ్డకూ, అక్కడ అవాసమేర్పచుకున్న ప్రజలకూ యీ కాలువ వర ప్రసాదమే కాలువ పొడుగునా, గ్రామస్థులు ఎనలేని ఉత్సాహ సందర్భంలో కాలువలో ఉరకలు వేసే పరుగిడుతున్న జలాలను చూసి మురిసిపోయారు వీళ్లువేసి వున్న తమ భూములలో రతనాలు పండించ గల సమయం వచ్చింది కదా అని వారంతా ఆనందపడ్డారు.

కాలువ త్రవ్వకంపని పూర్తి అయిందంటే, సాలీనా 28.75 లక్షల ఎకరాల భూమికి సేద్యపు నీరు లభిస్తుంది. ఎంతో సారవంతమైన భూమి కావడంతో సాగునీరు వుంటే, యీ భూములలో దిగుబడి హెచ్చుగా వుంటుంది ఈ కాలువ క్రింది భూములలో సాలీనా సుమారు 21 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి కాగలవని అంచనా

అయితే, యీ ప్రాంతంలో జనసాంద్రత అతి స్వల్పం. అక్కడిగ్రామాలను వేళ్లమీద లెక్క పెట్టవచ్చు. కొన్ని చోట్ల చదరపు మైలుకు ఆరుగురు కూడా ప్రజలులేరు. ఇక్కడ హెచ్చు జనసాంద్రతగల ప్రాంతమంటే చదరపు మైలుకు 40 మంది వరకూ నివసించే ప్రాంతమన్నమాట. అందువల్ల అక్కడకు అనేక కుటుంబాలను తరలించవలసి వుంటుంది. ఆ ప్రాంతానికి తరలివచ్చేవారికి వసతి, కమ్యూనికేషన్లు, మంచి నీరు, విద్యుత్తు, పాఠశాలలూ, ఆసుపత్రులూ యీ మొదలైన సౌకర్యాలు కల్పించేందుకు దాదాపు 213 కోట్ల రూపాయలు ఖర్చయ్యే ఒక బృహత్ప్రణాళిక రూపొందించబడింది.

ఈ కాలువ క్రింద భూములను వివిధ వర్గాల ప్రజలకు కేటాయించాలని తలపెట్టబడింది ఫీడర్ కాలువ త్రవ్వకానికి గాను తమ భూములను ప్రభుత్వానికి దత్తం చేయవలసి వచ్చిన వారికీ, మాజీ జాగీర్దార్లకూ, మాజీసైనికులకూ సేనా, లడఖ్ రంగాలలో తమ ప్రాణాలను కోల్పోయిన సైనికుల కుటుంబాలకూ, భూమి పుట్రాలేని పేద రైతులకూ యీ భూములు పంపిణీ చేయబడతాయి. అప్పుడు యీ ప్రాంతపు జనాభా సుమారు 20 లక్షలకు పెరుగుతుంది.

ఈ కాలువ త్రవ్వకంతో రాజస్థాన్ రూపమే మారిపోతుంది. నీటి బొట్టైనా లేక అనాదిగా ఆ వాసమే లేకుండా వున్న రాజస్థాన్ ఎడారి యికపైన సస్యశ్యామలమై అలరారుతుంది. అక్కడ నవనాగరికతకు అంకురార్పణ జరిగింది

రాజస్థాన్ కాలువ పొలాలకు నీటి నందించే పంట కాలువ మాత్రమేకాదు. రాజస్థాన్ ప్రజలకు శాశ్వత నిరుపంతరంనిచ్చే గంగామాత.

జనవాణి

కమలాపురం-జమ్మికుంట రోడ్డు

ఆర్యా,

ఇటీవల కరీంనగరం జిల్లా పరిషత్తు తెలంగాణా ప్రాంతీయ కమిటీ ఆర్థిక సహకారంతో. భారీ ఎత్తున జిల్లాలో రోడ్ల నిర్మాణానికి పూనుకున్నదని తెలిసింది ఈ విషయమై జిల్లా పరిషత్తును అభినందించవలసి యున్నది.

కాని ఇంతవరకు నిర్ణీత పథకమేదీ ఉన్నట్లు కన్పించదు ఏ ఊరును డి ఏ ఊరు వరకు రోడ్డు నిర్మించాలనే విషయమై నిర్ణయాలు గైకొన్నట్లు తెలియదు.

ఆ విషయం ఎట్లున్నా, ఎనిమిది మాసాల క్రితం (సెప్టెంబర్ 17) "ఆంధ్రభూమి" ద్వారా జమ్మికుంట హనుమకొండ రోడ్డు (కమలాపురం మీదుగా) నిర్మించవలసిందిగా చేసిన విజ్ఞప్తి అధికారుల దృష్టికి వచ్చినట్టు కన్పించదు రోడ్ల నిర్మాణానికి జిల్లా పరిషత్తులు పూనుకొంటే ఈ రోడ్డు నిర్మాణానికి కరీంనగర్ వరంగల్ జిల్లా పరిషత్తులు ప్రాధాన్యం చూపాలి

వాస్తవం కరీంనగర్ జిల్లా పరిషత్తు రోడ్ల నిర్మాణం చేపట్టినందున ప్రజోపయోగానికి పనికి వచ్చే ఈ రోడ్డును అంటే జమ్మికుంట నుండి మడిపల్లె కన్నూరుల మీదుగా కమలాపురంవరకు నిర్మించాలి జమ్మికుంట, కమలాపురం ఈ జిల్లాలోని ప్రముఖ వ్యాపార కేంద్రాలు ఈ రెండిటిమధ్య దూరం ఎనిమిది మైళ్ళే ఐనా, ఇప్పుడున్న రోడ్డు హుజూరాబాద్ మీదుగా 20 మైళ్ళు ప్రయాణం చేయాలి పైగా రోడ్డు లేక వర్షాకాలంలో మడిపల్లె, కన్నూరు ప్రజలు చాలా కష్టాలకు గురికావలసి వస్తున్నది కాబట్టి ఈ రోడ్డు జమ్మికుంటనుండి మడిపల్లె, కన్నూరుల మీదుగా కమలాపురం వరకు నిర్మిస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుందనీ, వ్యాపారాభివృద్ధికి తోడ్పడుతుందనీ కాబట్టి ఈ పథకాన్ని చేర్చుకోవలసిందిగా కరీంనగరం జిల్లా పరిషత్తును కోరుతున్నాను.

యస్. వెంకటనారాయణ
కమలాపురం

రెజిమెంటల్ బజార్‌లో నీటి కొరత

ఆర్యా,

రెజిమెంటల్ బజార్ లోని హిల్ స్ట్రీట్ ప్రాంతంలో నీటి కొరత తీవ్రమవుతూన్నది ఇటీవల కొన్ని దినాలుగా లారీలలో నీరు తీసుకువచ్చి ప్రజలకు సరఫరా చేస్తున్నారు. అయితే ఇది చాలినంతగా జరగడంలేదు. హిల్ స్ట్రీట్ స్కూలు వద్ద ఒక కుళాయి ఉన్నది. అయితే అది నిరుపయోగమైన స్థితిలో ఉన్నది

ఈ ప్రాంతంలోని ప్రజలకు చాలినంతగా నీరు సరఫరా కావడానికిగాను కుళాయినుండి ఎక్కువసేపు నీరు వచ్చే ఏర్పాటు చేయడంగాని, "ఓవర్ హెడ్ టాంక్" నొకదానిని నిర్మించి నీటిని సరఫరా చెయడంగాని అవసరం.

ఎ. జి. వెంకటేశం
సికింద్రాబాద్

చక్కెర పంపిణీ

ఆర్యా,

నగరంలో చక్కెర పంపిణీ వర్తమాన అస్తవ్యస్తంగా ఉన్నది. ఇంతవరకు దుకాణాల వారు కాకా వారులకు మాత్రమే ఇవ్వవలసి వస్తున్నది ఎప్పటికప్పుడు ఏదో ఒక దుకాణంలో సరకులు కొనుక్కునే వారికి చాలా ఇబ్బంది కలగడం జరుగుతుంది. కార్డుల పద్ధతి కానీండి, మరొక పద్ధతి కానీండి ఎవరికైనా ఎక్కడికైనా చక్కెర దొరికే ఏర్పాటు చేయాలని ప్రార్థన.

ఆర్. శ్రీనివాసరావు
సికింద్రాబా

"వామపక్షానికే అధిక సంఖ్యాకుల మద్దతు"

బొంబాయి విలేకరుల గోష్ఠిలో సుందరయ్య ప్రకటన

బొంబాయి, మే 19

భారత కమ్యూనిస్టుపార్టీ సభ్యులలో 65 శాతానికిపైగా వామపక్ష వర్గం పట్ల విశ్వాసం కలిగి ఉన్నారని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో కమ్యూనిస్టువర్గ నాయకుడు. కమ్యూనిస్టుపార్టీ జాతీయ కౌన్సిల్ సస్పెండ్ చేసిన వారిలో ఒకరైన శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య నేడిక్కడ అన్నారు.

"భారత కమ్యూనిస్టు పార్టీ అంటే డాంగే వర్గం అంటే సోషలిస్టు వ్యతిరేక పద్ధతులను అవలంబిస్తున్నదని, వారిని కమ్యూనిస్టు అనడానికి వీలులేదని ఆయన అన్నారు.

వామపక్షవర్గంవారి పార్టీ మహాసభ జూన్ నెలాఖరున ఢిల్లీలో జరుగుతుందని ఆయన అన్నారు. అప్పుడే పరిస్థితికి ఎక్కువ అనుయాయులు ఉన్నారో చూడవచ్చునన్నారు. వామపక్ష "కార్యవర్గం" మే 28 నాడు ఢిల్లీలో సమావేశమవుతుంది. ఈ కార్యవర్గంలో పూర్వపు కేంద్ర కార్యవర్గ సభ్యులందరికీ సభ్యత్వం ఉన్నదని ఆయన అన్నారు.

పత్రికావిలేకరులగోష్ఠిలో మాట్లాడుతున్న శ్రీ సుందరయ్య డాంగే వర్గం వామపక్షంవారిని "చైనా ఏజెంట్లని" ఆరోపించినదన్నారు. "మేము చైనా ఏజెంట్లమైతే డాంగే వర్గాన్ని రష్యా ఏజెంట్లు అనవలసివస్తుంది. కాని ఈ ఆరోపణలు, ప్రత్యారోపణలు భారత కమ్యూనిస్టుపార్టీ నిర్మాణానికి ఏవిధంగా

కేంద్రం,రాష్ట్రాల మధ్య రెవెన్యూ పంపిణీపై పునఃపరిశీలన

న్యూఢిల్లీ, మే 19

మూడవ ఆర్థిక కమిషన్ సిఫార్సులననుసరించి కేంద్ర, రాష్ట్రాల మధ్య ప్రస్తుతం అమలులోఉన్న రెవెన్యూ పంపిణీ విధానాన్ని నాలుగవ ఆర్థిక కమిషన్ పునఃపరిశీలిస్తుంది.

రాజ్యాంగం 275 (1) ఆర్టికల్ క్రింద ఇచ్చేసహాయకగ్రాంట్లను కూడా కమిషన్ మార్చవచ్చు.

ఈ వ్యవహారంపట్ల అనాసక్తి కలవారు లిఖితపూర్వకంగాతమ అభిప్రాయాలను తెలియపరచాలని కమిషన్ కోరుతున్నది.

కాంగ్రెస్‌లో చేరాలని కమ్యూనిస్టులలో ఒక వర్గం యోచన

శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి వెల్లడి

మంగుళూరు, మే 19 (పి. టి. ఐ)

ప్రజాస్వామ్యలోనూ, సోషలిజంలోనూ విశ్వాసంకలవారందరు కాంగ్రెస్‌లో చేరాలని, దేశ శ్రేయస్సుకోసం చేయిచేయికలిపి కృషి చెయ్యాలని కేంద్ర మంత్రి శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి ఆహ్వానించారు.

మైసూరు ప్రదేశ్ కాంగ్రెస్ ఏర్పాటు చేసిన రాజకీయ మహాసభలలో ప్రసంగిస్తూ శ్రీ శాస్త్రి పైవిధంగా అన్నారు. కొందరు ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యులు కాంగ్రెస్‌లో చేరాలని నిశ్చయించుకోవడం పట్ల శ్రీ శాస్త్రి హర్షం ప్రకటించారు. కాంగ్రెస్‌లో చేరదలచిన ప్రజా సోషలిస్టుపార్టీ సభ్యులు జూన్ 10వ తేదీన లక్నోలో సమావేశమౌతారని. కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ఆ సభలో ప్రసంగిస్తారని శ్రీ శాస్త్రి వెల్లడించారు.

కమ్యూనిస్టు పార్టీలోని ఒకవర్గం కూడా కాంగ్రెస్‌లో చేరాలనిఆలోచిస్తున్నట్టు శ్రీశాస్త్రి తెలియజేశారు అయితే అట్టి ప్రతిపాదనలకు అంగీకరించేముందు కాంగ్రెస్ వారు ఒకటికి పదిసార్లు ఆలోచించాలని కూడా ఆయన అన్నారు.

చైనా దురాక్రమణ జరపలేదట

చైనా ఇండియాపై "దురాక్రమణ" జరిపినదని ఒప్పుకోడానికి నేను సిద్ధంగా లేనని సుందరయ్య అన్నారు. చిరకాలంగా వివాదాస్పదమై ఉన్న మక్‌మహాన్ రేఖను అతిక్రమించి చైనా "పెద్దపొరపాటు చేసినదని ఆయన అన్నారు." ఇతర పరిశ్రమలనీకు చెందిన భూభాగాన్ని ఆక్రమించుకునే ఉద్దేశంతో ఏకమ్యూనిస్టుదేశం ఎప్పుడు దురాక్రమణ జరపదు మార్కిది మూల సిద్ధాంతం దీన్ని ఒప్పుకొననినాడు మేము కమ్యూనిస్టు పార్టీలో ఎంతమాత్రం ఉండజాలము అని ఆయన అన్నారు.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమాన్నిగురించి పేర్కొంటూ దానికి రష్యాకాని, చైనాకాని నాయకత్వం వహించడంలేదని, అందుచేత దానిలో ఏ ఒక్కదాన్ని అనుసరించడమన్నే ప్రసక్తే లేదని అన్నారు. ఒకరి అభిప్రాయాలను ఒకరు తెలుసుకొనడానికి అదొక వేదిక మాత్రమేనని ఆయన అన్నారు.

తిరుగుబాటు దారుల దాడిలో బర్మా సేనాధికారుల మరణం

రంగూన్, మే 19

బర్మా సైన్యానికిచెందిన లెఫ్టినెంట్ కర్నల్ ఖంమాంగు, ఆయన కుమారుడు. మరో ఐదుగురు సైనికులను దక్షిణషాన్ రాష్ట్రంలోని సన్నాంగు వద్ద షాన్ తిరుగుబాటు దారులు ఈనెల 13న హతమొనర్చినట్లు నేడిక్కడ అధికారికంగా ప్రకటించారు.



క్రిస్టియన్ సంక్షేమ సంఘ ప్రతినిధివర్గం గవర్నర్‌ను కలుసుకున్నప్పటి దృశ్యం

పాలస్తీనా, యెమన్ సమస్యలపై అరబ్ రాజ్యాలకు రష్యా పూర్తి సమర్థన

సోవియెట్ ప్రధాని కృశ్చేవ్ హామీ

పోర్ట్‌సయీద్, మే 19

పాలస్తీనా, యెమన్ సమస్యలపై అరబ్ రాజ్యాలకు రష్యా పూర్తిగా బలపరిచినదని సోవియట్ ప్రధానికృశ్చేవ్ నేడు ఇక్కడి అన్నారు.

"పాలస్తీనా సమస్య న్యాయంగా శీఘ్రమేపరిష్కారం కావాలని సోవియట్ యూనియన్ వాంఛిస్తున్నది న్యాయంగా దీనిని పరిష్కరించాలనే అరబ్‌ప్రజల అభ్యర్థనను సోవియట్ యూనియన్ పూర్తిగాబలపరుస్తున్నది" అని బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగిస్తూ కృశ్చేవ్ అన్నారు.

సోవియట్ ప్రధాని ఈ విధంగా అన్నప్పుడు ప్రజలు పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు.

విమోచనకూ స్వాతంత్ర్యపరిరక్షణకూ యెమన్ సాగించిన న్యాయమైన పోరాటాన్ని రష్యా బలపరచిందని ఆయన అన్నారు.

యెమన్‌లో పూర్వపు పరిస్థితినే బలవంతంగా రుద్దడానికి సామ్రాజ్యవాద దేశాలు తమ బలాన్ని ఉపయోగించాలని యత్నిస్తున్నాయని ఆయన అన్నారు, వారు చేస్తున్న ఈ యత్నాలు గర్హనీయమైనవని కృశ్చేవ్ ఖండించారు.

అంగోలాలో కానీ, మొజాంబిక్‌లో కానీ లేక మరెక్కడైనాకానీ ఆసియా, ఆఫ్రికాలలో వలసపాలనకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలను తాము బలపరుస్తామని ఆయన పునరుద్ఘాటించారు.

చిన్నచిన్న రాజ్యాలపై సామ్రాజ్యవాదులు యుద్ధానికి తలపడే పరిస్థితి అంతమొందినదని ఆయన అన్నారు.

సూయజ్ కాలవపై 1956 లో సంభవించిన వివాదాన్ని ప్రస్తావిస్తూ ఆ సమయంలో స్థిరనిశ్చయంతోకొన్న ఈజిప్ట్ ప్రజలపట్ల సోవియట్ ప్రజలకుఎంతో గౌరవమున్నదని ఆయన అన్నారు.

బ్రిటన్, ఫ్రాన్స్, ఇజ్రాయిల్ సేనలను ఈజిప్ట్ ప్రజలు ఎలా ఓడించారో సామ్రాజ్యవాదులను అర్థంచేసుకోలేకపోయారని ఆయన అన్నారు. ఈజిప్టు ప్రజలు అంతటితోకూడా అద్భుతమైన పనులు చేస్తున్నారని ఆయన అన్నారు.

పోలాండ్ ప్రతినిధులతో కూడిన జలాంతర్గాములను మధ్యధరా సముద్రానికి పంపాలనే పథకాన్ని అమలుపరచడం ద్వారా ఈ ప్రాంత భద్రతకు అట్లాంటిక్ కూటమి ముప్పుకలిగిస్తుందని ఆయన అన్నారు.

ఈ ప్రాంత ప్రజల అనుమతిలేకుండా వారి శ్రేయస్సును గురించి పట్టించుకోకుండా మధ్యధరా సముద్రాన్ని అక్కడి దేశాలనూ మరణ ప్రయోగ ప్రాంతంగా తయారుచేయాలని అట్లాంటిక్ కూటమి వాంఛిస్తున్నదని కృశ్చేవ్ హెచ్చరించారు.

కాంబోడియాపై భద్రతా మండలి చర్చ ప్రారంభం

జెనీవాసభ ఏర్పాటు చేయాలని రష్యా విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి, మే 19

ఇండో-చైనా ప్రాంతంలో దురాక్రమణ చర్యలకు అమెరికా పాల్పడుతున్నదృష్ట్యా 14 రాజ్యాల మహాసభను తిరిగి ఏర్పాటు చేయాలని రష్యానేడు ప్రతిపాదించింది.

1954లో జెనీవాలో కుదుర్చుకొన్న ఒప్పందాన్ని అమెరికా ఉల్లంఘించినదని భద్రతామండలి సమావేశంలో ప్రసంగిస్తూ సోవియట్ ప్రతినిధి డా విక్టోలాయ్ పెద్దరెంకోవిమర్శించారు. వియత్నాం ప్రజలతో అమెరికాయుద్ధం చేస్తున్నదనీ. కాంబోడియాపై కూడా ఆధిపత్యంచెలాయించాలనిచూస్తున్నదని ఆయన అన్నారు.

కాంబోడియా వ్యవహారాలలోనూ ఆ ప్రాంతంలోని ఇతర రాజ్యాల వ్యవహారాలలోనూ అమెరికా జోక్యంకలగచేసుకోకుండా ఆపాలని ఆయనవిజ్ఞప్తి చేసారు

అమెరికా, దక్షిణ వియత్నాంలపై తమ ప్రభుత్వం చేసిన ఫిర్యాదును భద్రతామండలికి సమర్పిస్తూ.ఆ ప్రాంతంలో శాంతికి నిరంతరం భంగం వాటిల్లుతున్నదని కాంబోడియా ప్రతినిధి సాన్ వోయెన్ సాయ్ అన్నారు.

కాంబోడియా తాటస్థ్యం ప్రాదేశిక సమగ్రతల పరిరక్షణకు హామీ ఇచ్చే నిమిత్తం జెనీవా మహాసభను తిరిగి ఏర్పాటు చేయాలనికూడా ఆయన కోరారు.

దక్షిణ వియత్నాం ప్రభుత్వం న్యాయ విరుద్ధంగా ఏర్పడినదని ఆయన అన్నారు. కాంబోడియాపై దురాక్రమణ చర్యలు జరపడానికి దక్షిణ వియత్నాం సేనలను అమెరికా పంపుతున్నదని రష్యా ప్రతినిధి పెదరెంకో అన్నారు.

కాంబోడియా సమర్పించిన ఫిర్యాదుపై భద్రతామండలి నేడు చర్చ ప్రారంభించింది. ఈ చర్చలో దక్షిణ వియత్నామ్‌ను పాల్గొనకుండా రష్యా చేసిన యత్నం విఫలమైపోయింది దక్షిణ వియత్నామ్ పాల్గొనడానికి అనుకూలంగా తొమ్మిదివోట్లురాగా ప్రతికూలంగా రెండువోట్లే వచ్చాయి.

కాంబోడియా-వియత్నామ్‌సరిహద్దులో సుస్థిరపరిస్థితిని కల్పించడానికి దోహదంచేసే యంత్రాంగాన్ని సమితి అధ్వర్యాన ఏర్పాటు చేయాలనే సహాయకమైన ప్రతిపాదనను దేనికైనా తమ దేశం పరిశీలించగలదని అమెరికా ప్రతినిధి చార్లెస్ యాస్ట్ అన్నారు. తమపై చేసిన ఆరోపణలు నిరాధారమైనవని ఆయన అన్నారు.

జూన్ 26 నాడు అసెంబ్లీ సమావేశం

హైదరాబాద్, మే 19

రాష్ట్ర లెజిస్లేటివ్ అసెంబ్లీ జూన్ 26న సమావేశమై లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు 10 మంది సభ్యులను ఎన్నుకొంటుందని నేడిక్కడ తెలియవచ్చినది.

ప్రణాళికా పథకాల నిర్వహణలో కాలేజిఅధ్యాపకులకువిద్యార్థులకు స్థానం కల్పించడానికి నిర్ణయం

న్యూఢిల్లీ మే 19

కాలేజి, యూనివర్సిటీ అధ్యాపకవర్గం. విద్యార్థి వర్గం నుండి సాంఘిక సేవా దృక్పథం కలవారికి పరిశ్రమల కార్యక్రమాలపాలలో స్థానం కల్పించాలని ప్లానింగ్ కమిషన్, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ అంగీకారానికి వచ్చాయి.

ప్రణాళికా పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలులో సహకరించదలచిన కాలేజీ, యూనివర్సిటీ అధ్యాపకులకు శిక్షణ సౌకర్యం కల్పించడానికి ఉద్దేశించిన ఒక ప్రతిపాదనను కూడా అమోదించారు. ఒక్కొక్క జట్టులో 25 మందివంతున జట్లుజట్లుగా సుమారు 15 రోజులపాటు శిక్షణ గరపుతారు.

దేశంలోని 45 యూనివర్శిటీలు, 2 వేల కళాశాలలలో 65 వేల మంది అధ్యాపకులు ఉన్నారు. అధ్యాపకుల సంఖ్య ప్రతిసంవత్సరం 5శాతం పెరుగుతున్నది. ఈ సంస్థలలో ఉన్న మేధావులను ప్రణాళికా పథకాల అమలులో ఏ విధంగా ఉపయోగించుకో వచ్చునన్న విషయమై పానింగు కమిషన్ యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్‌తో ఇటీవల సంప్రతించింది.

విద్యాసంస్థలలో ఇదివరకే ప్లానింగు పోరం కార్యక్రమం 1955వ సంవత్సరంనుండి అమలులోవుంది. ప్రస్తుతం 800ప్లానింగు పోరంలు పనిచేస్తున్నాయి ఒక్కొక్క పోరంకు సాలీనా 400 రూపాయల గ్రాంటు లభిస్తున్నది. రోడ్ల నిర్మాణం, సాంఘిక, ఆర్థికసర్వే మొదలైన కార్యక్రమాలకు ఈ గ్రాంటును వినియోగిస్తున్నారు.

అధికార వికేంద్రీకరణ ఫలితంగా, స్థానిక పథకాలపై సర్వే, వాటిఅమలు అరచనాలు తయారీ మొదలైన విషయాలను క్రింది మెట్టులలోనిర్వహించవలసిన అగత్యం ఏర్పడినదని భావిస్తున్నారు. ఐతే ఇప్పుడున్న ప్రభుత్వ యంత్రాంగం ఈ పనుల నిన్నటివట్టు పూర్తి శ్రద్ధ వహించడానికి తగిన అవకాశంలేదు. విద్యాసంస్థల నుండి ముఖ్యంగా కాలేజి, యూనివర్శిటీ అధ్యాపకుల సహకారం పొందడం ద్వారా ఈ కొరతను చాలావరకు భర్తీ చేయవచ్చునని భావించారు.

బి. సి. రాయ్ స్మారక బహుమతుల ఏర్పాటు

బొంబాయి, మే 19

బెంగాల్ పూర్వపు మంత్రి, ప్రఖ్యాత వైద్యుడుఅయిన డాక్టర్ బి.సి రాయ్ సంస్మరణార్థం నోబెల్ బహుమతి మాదిరిగా ఆరుబహుమతులను ఏర్పాటు చేస్తున్నారు.

ఈ విషయాన్ని నేడిక్కడప్రకటిస్తూ భారతీయ వైద్యమండలి అధ్యక్షుడు డాక్టర్ సి. ఎస్. పటేల్ "డాక్టర్ బి.సి. రాయ్ నేషనల్ అవార్డు ఫండ్" అనేపేర ఒకనిధిని ఏర్పాటు చేశామని తెలిపారు.

జె.బి. ముత్యాలరావుకు ఆపరేషను

హైదరాబాద్, మే 19

లోక్‌సభలో ప్రభుత్వ డిప్యూటీనేత వి.పి శ్రీ జె. బి. ముత్యాలరావుకునేడు గాంధీ హాస్పిటల్‌లో డాక్టరు సుబ్బారావు అపరేషను చేశారు. ఆయన కొద్దిరోజులపాటు హాస్పిటలులో వుంటారు.

బొంబాయిలో జరిగిన ఎ. ఐ. సి. సి. సమావేశంలో పాల్గొని శ్రీముత్యాలరావు నిన్నటిరోజున ఇక్కడికివచ్చారు.

పంచాయితీ ఎన్నికల సందర్భంగా గంగవరంలో కొట్లాట

ఇద్దరికి గాయాలు

హైదరాబాద్, మే 19

పంచాయతి ఎన్నికల సందర్భంగా కర్నూలుజిల్లాలోనిగంగవరంగ్రామంలో నిన్న మొదటి కొట్లాట జరిగింది రెండు వర్గాలకు చెందిన వారు తుపాకులు కాల్చుకోగా, ఇద్దరికి గాయాలు తగిలాయి.

ఈ రెండు వర్గాలూ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు వాగిరెడ్డి అనే అతను తుపాకులతో కత్తితో మరో 8 మందితో కలసివెళ్ళి ఎదుటివర్గంపై దాడి జరిపి ఇద్దరిని గాయపరచినట్లు ఇక్కడి ప్రధాన పోలీసు కార్యాలయానికి అందిన సమాచారం ద్వారా తెలుస్తున్నది.

దక్షిణ యెమన్ విమోచనకు సహాయం

సభ్య దేశాలకు అరబ్‌లీగ్ కౌన్సిల్ విజ్ఞప్తి

లండన్, మే 19

దక్షిణ యెమన్ విమోచనకై విలయిసంతవరకూ పోరుసలపలేనిదిగా అరబ్ రాజ్యాలకు విజ్ఞప్తిచేస్తు అరబ్‌లీగ్ తీర్మానించినట్లు రేడియో ప్రకటించింది.

22 వారం.

జయంతి సోదరులు అంజలి పిక్చర్స్

మీ వ్యాధియాలపై గాడ్ పైన ముద్రవేసే మహత్తర చిత్రం!

మాగామనసులు

మాగామనసులు

నిర్మాత: సుందరరావు, ఆదుర్తి సుబ్బరావు

దర్శకుడు: ఆదుర్తి సుబ్బరావు

సంగీతం: సుశీల

సంగీతం: సుశీల

సంగీతం: సుశీల

సుమారు 16 కోట్ల ఖర్చుతో దేశంలో ఇళ్లకొరత పరిష్కారం

బొంబాయి మే 19 (పి.టి.ఐ)

దేశంలో ఇండ్లకొరత సమస్యను పరిష్కరించడానికై 1961-76 మధ్య కాలంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో వరుసగా 180 లక్షలు, 220 లక్షల ఇండ్లను నిర్మించడానికై 15 500ల కోట్లరూపాయలు అవసరమై వున్నట్టు కేంద్ర ప్రభుత్వం నియమించిన సహకార గృహనిర్మాణ సంస్థల పరిశీలక బృందం అంచనా వేసింది. ఈ మధ్య కాలంలో జనాభా పెరుగుదల దృష్ట్యా గ్రామీణ ప్రాంతాలలో అదనపు గృహ నిర్మాణానికి సంబంధించిన అవసరాలు, ఇప్పుడు మంచిస్థితిలో లేని ఇండ్లకు మరమ్మతులు మొదలైనవి ఈ మొత్తంలో చేరి వుండలేదు నాలుగు, ఐదవ ప్రణాళికలలో గృహనిర్మాణ వద్దుల క్రింద 3 వేల కోట్ల రూపాయలను మాత్రం ప్రత్యేకించే అవకాశ మున్నట్టు తెలుస్తున్నది. సహకార గృహనిర్మాణ సంస్థల పరిశీలక బృందం తయారు చేసిన నివేదికలో పై విషయాలు వెల్లడి అయినవి. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ ఆర్థిక వ్యవహారాలవిభాగంతో నివేదికనురిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన తాజా బులెటిన్‌లో ప్రకటించింది.

కరీమ్‌నగర్ జిల్లాలో పశుసంక్షేమ కార్యక్రమాలు

కరీమ్‌నగర్, మే 19

1961వ సంవత్సరపు లెక్కల ప్రకారం కరీమ్‌నగర్ జిల్లాలో గల పశు సంపద కోళ్ళతోసహా26,09 509 జిల్లా పశువైద్యశాఖనిబృందం 1963-64లో 15 వేల పశువులకు వైద్యం చేసింది

1963-64 సంవత్సరంలో వీణవంక, రాయకల్ గ్రామాలలో రెండు గ్రామీణ పశువైద్యశాలలను తెరిచారు టూరింగ్ వెటర్నరీ డిస్పెన్సరీని మైనర్ వెటర్నరీ డిస్పెన్సరీగా మార్చుచేశారు.

జిల్లాలోని 21 బ్లాకుల ప్రధాన కేంద్రాలలోను పశువైద్యశాలలు ఉన్నాయి. ఇవికాక, 1 వెటర్నరీ అనుపత్రి, 7 మైనర్ వెటర్నరీఅనుపత్రులు, శాశ్వత గ్రామీణ పశువైద్యశాలలు, 5 సంచార పశువైద్యశాలలుఉన్నాయి.

కరీంనగర్ లోగల పశుసంవర్ధన కేంద్రంలో ముర్రాజాతి బర్రెలను, మల్లి జాతి పశువులను పెంచుతున్నారు ఒక కోళ్ళ పెంపక కేంద్రాన్ని. గొర్రెలు-ఊలు పరిశ్రమల విస్తరణకేంద్రాన్ని కూడానిర్వహిస్తున్నారు ముల్కనూరు, బోయనపల్లి, రాయలపల్లి, ఎలిగైడ గ్రామాలలో గొర్రెలు-ఊలుపరిశ్రమల విస్తరణ కేంద్రాలను ప్రారంభించారు.

46 అంబోతులను, 13 పొట్టేళ్ళను పంచాయతీ సమితులలో పంచిపెట్టారు

పశువులను నవ్యంగా చూడవలసిన అవశ్యకతనుగూర్చి రైతులకు తెలియ చెయ్యడానికి, గోసంవర్ధన వారోత్సవ సందర్భంలో కొత్తపల్లి గ్రామంలో పశుప్రదర్శనాన్ని ఏర్పాటుచేశారు 200 బహుమతులను ఇచ్చారు.

సంఘ సేవకుడు శ్రీ పందిరి గురువు అకాల మరణం

విజయవాడ మే 18

శ్రీ లవణం ఇలా వ్రాస్తున్నారు:

"పట్నాడు తాలూకాలోని ప్రముఖ కార్యకర్త శ్రీ పందిరి గురువుగారు ఏప్రిల్ 30వ తేదీ మధ్యాహ్నం రెంటచింతల మిషన్ ఆస్పత్రిలో మరణించారని తెలుపుటకు విచారిస్తున్నాను. గత 4 సంవత్సరాలుగా క్షయ వ్యాధితో బాధపడుతున్నారు. వీరికిభార్యాపిల్లలు ఉన్నారు.

"గురువుగారు అస్పృశ్యతా నిర్మూలకై హరిజన దేవాలయ ప్రవేశం కరవంక్తి భోజనాలు స్వగ్రామమైన తుమ్రుకోడులో జరిపించడం ద్వారా ప్రజా రంగంలో పని ప్రారంభించి కుల బహిష్కరణకు లోనయ్యారు ఈ సమయంలోనే గోరాగారితో పరిచయం నాస్తికత్వం, ఆర్థిక సమాన తఉద్యమం భూదాన ఉద్యమం-పార్టీలుఆడంబరాల వ్యతిరేకోద్యమం-అన్నిటిలో గోరాగారికి కుడిభుజంగా పనిచేశారు. 1955ఎన్నికలలో పార్టీ రాహిత్యం, నిరాడంబరత సిద్ధాంతాలపై మాచెర్ల నియోజకవర్గం నుండి ఆంధ్ర శాసనసభకు పోటీచేశారు. 1960 మార్చిలో హైదరాబాదులో ఆంధ్రప్రదేశ్ శాసనసభముందు పార్టీలు—ఆడంబరాలకు వ్యతిరేకంగా గోరాగారు జరిపిన సత్యాగ్రహంలో పాల్గొన్నారు. నందికొండ ప్రాజెక్టుకై జరిగిన ఉద్యమంలోనూ, తమ తాలూకాలో అంబర్ చరఖా ప్రవేశ పెట్టుటలోనూ ప్రముఖపాత్ర వహించారు.

"వారి వయస్సు సుమారు 45 సంవత్సరాలు నాస్తిక కేంద్రం తరపున వారి కుటుంబానికి నా సానుభూతి తెలియచేస్తున్నాను."

అమలాపురంలో శంకరజయంతి ఉత్సవం

అమలాపురం, మే 19

శ్రీ శంకర జయంతి సందర్భమున స్థానికగోష్ఠి సంఘమువారి ఆధ్వర్యంలో యీనెల 16వ తేదీన సభ జరిగింది. శ్రీ పి కామశాస్త్రి అధ్యక్షత వహించారు. శ్రీ జి వి సుబ్బారావు బెంగుళూరులో శ్రీ శృంగేరి, శ్రీ ద్వారకా మఠాధిపతుల పవిత్ర సందేశము గూర్చి యు సంయుక్త ప్రకటన గూర్చియు సభికులకు తెలియజేశారు

శ్రీ శంకర జయంతిని పబ్లిక్ సెలవు దినముగా ప్రకటించాలని శ్రీ, ఆదిశంకరుల గౌరవార్థం ఒక తపాలబిళ్ల ప్రచురించాలని కోరుతూ సభవారు తీర్మానించారు ఉభయామ్నాయ ఛీశారదామఠపు కలయిక హైందవ ధర్మోద్ధరణకు యెంతయు శ్రేయోదాయకమని, ఇదేవిధంగా యితర ఆచార్య పీఠములనుగూడా సమైక్యపరచుటకు యత్నించుట అవసరమని సభవారు తీర్మానించారు. ప్రపంచ శాంతికై శ్రీ శృంగేరి ద్వారకాస్వాములవారల సంయుక్త ప్రకటనను సభవారు శిరసావహించారు

కాశ్మీర్‌పై స్వతంత్ర పార్టీ విధానం

మద్రాస్ మే 19 (పి. టి. ఐ.)

స్వతంత్రపార్టీ జనరల్ కౌన్సిల్ సమావేశం జూన్ 29, 30 తేదీలలో బొంబాయిలో జరగనున్నట్టు స్వతంత్ర పార్టీ కార్యదర్శి శ్రీ మసానీ ఇక్కడ ప్రకటించారు

జనరల్ కౌన్సిల్ సమావేశ లో కాశ్మీర్ సమస్యపట్ల స్వతంత్రపార్టీ విధానం నిర్ణయంకాగలదని ఆయన తెలియజేశారు.

కాశ్మీర్ ప్రధాని సాదిక్ ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, మే 19

కాశ్మీర్ ప్రధాని శ్రీ జి ఎం. సాదిక్, బొంబాయి నుండి నిన్నరాత్రి యిక్కడకువచ్చారు. షేక్ అబ్దుల్లాపాకిస్తాన్‌కు బయలుదేరి వెళ్ళేవరకు ఆయన రాజధానిలోనే ఉంటారు.

అబ్దుల్లా 20వ తేదీన ఇక్కడకువచ్చి 23 వ తేదీన పాకిస్తాన్‌కు బయలు దేరి వెడతారు

ఢిల్లీలో అబ్దుల్లాను, తానుకలుసుకోబోవటంలేదని ఆయన చెప్పారు.

నెహ్రూతో షేక్ అబ్దుల్లా సమావేశానికి ముందు తరువాత కూడా, శ్రీ సాదిక్ నెహ్రూను కలుసుకుంటారు.

ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్, హోంమంత్రి శ్రీ నందా, ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి లను కూడా శ్రీ సాదిక్ కలుసుకుంటారు

కాశ్మీర్ రాష్ట్ర ప్రణాళికాసంఘ అధ్యక్షులు శ్రీ జి. ఎల్. డోగ్రాకూడా శ్రీ సాదిక్‌తో యిక్కడకు వచ్చారు. శ్రీ డోగ్రా ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షులు శ్రీ అశోక్ మెహతాను కలుసుకుని, రాష్ట్ర ప్రణాళికలపై చర్చలు జరుపుతారు.

కొత్తసోషలిస్టు పార్టీలో చేరరాదని కామత్ నిర్ణయం

బిన్నరేంద్రదేవనగర్, మే 19

సోషస్టు పార్టీ పి ఎస్ పి లను విలీనం చేసిన తరువాత అక్టోబరులో ఏర్పాటుచేయబడ్డ యే కొత్త పార్టీలో సభ్యుడుగా ఉండనని పార్లమెంటు సభ్యులు శ్రీ హెచ్ వి కామత్ నిన్న యిక్కడ విలేకరులకుచెప్పారు

కొత్తపార్టీవిధానం, కార్యక్రమంపై తనకు ఒక అభిప్రాయం లేదని అట్టి పార్టీలో తాను సభ్యుడుగా ఉండలేనని శ్రీ కామత్ అన్నారు తానుపి.ఎస్.పి. సభ్యునిగానే ఉంటానని, కాంగ్రెస్ పార్టీలో చేరబోననికూడా శ్రీ కామత్ చెప్పారు

సుమారు 50 మంది ప్రతినిధులు పార్టీ జాతీయ కార్య వర్గం ఎన్నికలకు పోటీ చేయనలసిందిగా తనపై ఒత్తిడి తీసుకువస్తున్నారని తాను పోటీచేయని పక్షంలో వారు నిరాహారదీక్ష పూనగలమని బెదిరించారని. అందువల్ల తాను జాతీయ కార్యవర్గానికి పోటీ చేస్తున్నానని శ్రీ కామత్ చెప్పారు.

అధిక లాభాలను ఆశించవద్దు

ఆహార ధాన్యాల నిరీత ధరలను పెంచితే కఠిన చర్యలు తప్పవని నల్లగొండ కలెక్టరు హెచ్చరిక

(ఆంధ్రభూమి విలేకరి)

భువనగిరి మే 19

ఆహార ధాన్యాలను అధిక లాభాలకు అమ్మితే వర్తకులపై కఠినచర్యలు గైకొనగలమని నల్లగొండ జిల్లా కలెక్టరు శ్రీ కె బిహ్లాల్ ఇక్కడ హెచ్చరించారు.

గత శనివారంనాడు ఇక్కడ విలేకరులు ఆయనను కలుసుకున్న సందర్భంలో పై విధంగా అన్నారు వివిధ రకాలకు నిర్ణయించిన ధరలను ఆయన వివరించారు

కలెక్టర్ శ్రీ లాల్ ఆంతకు ముందు వర్తకసంఘం ప్రతినిధుల సమావేశంలో కూడా మాట్లాడారు.

ధాన్యం ఎగుమతికిగాను వ్యాగన్ల సరఫరాకు లోగడ ఇచ్చిన పర్మిట్ నిలిపివేయడం గురించి వర్తకులు కలెక్టరుకు విజ్ఞాపన పత్రం సమర్పించారు.

నల్లగొండజిల్లాలో బియ్యం సరఫరా క్రమంగా నిర్వహించే బాధ్యత వర్తకులపై ఉన్నదని కలెక్టరు ఉద్బోధించారు. పర్మిట్లను మంజూరు చేసే విషయంలో అన్యాయం జరగకుండా శ్రద్ధ వహించగలనని శ్రీ లాల్ హామీ ఇచ్చారు.

నల్లగొండ కలెక్టరుకు భువనగిరి విలేకరుల విజ్ఞాపన

(ఆంధ్రభూమి విలేకరి)

భువనగిరి, మే 19

నల్లగొండ జిల్లా కలెక్టర్ శ్రీ కె. బి. లాల్ ఇటీవలన యిక్కడికి వచ్చిన సందర్భంలో తాలూకా పత్రికా విలేకరుల తరపున శ్రీ డి. పాపయ్య కలెక్టరుకు విజ్ఞాపన పత్రం సమర్పిస్తూ, వార్తలు సేకరించుటలో తాము యెదుర్కొంటున్న ఇబ్బందులను తెలియ జేసారు.

మంత్రులు కాని, ఉన్నత ఉద్యోగులు కాని ఈ ప్రాంతంలో పర్యటనకు రాబోవు ముందు ఆయా కార్యక్రమాలను పత్రికా విలేకరులకు తెలియ పరుస్తూ, వారితో బాటు పర్యటించి వార్తాలను సేకరించుటకు ప్రత్యేకమైన సౌకర్యాలు కలుగ జేయ వలసిందిగా విజ్ఞప్తి చేసారు. కలెక్టరుగారు తగు చర్యలు తీసుకొనగలనని వాగ్దానం చేసారు.

తుపాకీకాల్పుల అభ్యాసంరద్దు

హైదరాబాద్, మే 19

సికిందరాబాదు పైరింగ్ రేంజిలో 1964 మే 20 21వ తేదీలలో జరుగవలసివున్న తుపాకీకాల్పుల అభ్యాస కార్యక్రమాన్ని రద్దుచేశారు.

సిద్దిపేటలో శ్రీశరభేశ్వర ఉత్సవాలు

సిద్దిపేట మే

ఈ నెల 18 నుండి 17 వరకు శ్రీ శరభేశ్వరాలయములో శ్రీ ఉమామహేశ్వర కల్యాణ మహోత్సవములు అతి వైభవముగా జరుపబడినవి. బుత్విగ్వర్ణన. అగ్ని ప్రతిష్ట దేవతాహ్వానము మహారుద్రాభిషేకము కల్యాణ మహోత్సవము సైకిలు మోటర్ల ప్రదక్షిణ. ఉమామహేశ్వరులకుతఖిళ్యార్పణబండ ప్రదక్షిణ హోమబలి తోరణము అన్నదానము రథయాత్ర పూర్ణాహుతి, అవభృదస్నానముఅమ్మవారికికుంకుమార్చన అర్ధనా దీశ్వర పూజ్య అమ్మవారికి సహస్రనామార్చన పూజలు.హరికథలు. నాటకములు భరతనాట్యములు ఇత్యాది కార్యక్రమములు నిర్వహించబడినవి ఈ ఉత్సవములో ప్రజలు సమధికోత్సాహముతో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బీదలబస్తీ పాఠశాల పాలకవర్గ ఎన్నికలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, మే 19

సికిందరాబాద్ నామాల గుండు (బీదలబస్తీ)లోని బాలబాలికల పాఠశాల నూతన కార్యవర్గానికి ఈ దిగువ వారు నిన్న ఎన్నికైనారు.

అధ్యక్షుడు శ్రీ ఎ. యం. శంకరయ్య (బిల్డింగ్స్ కంటాక్టర్), ప్రధాన కార్యదర్శి శ్రీ యం. ఇ ముత్తయ్య, కార్యనిర్వాహక వర్గ సభ్యులు సర్వశ్రీ కె ఆళయ్య ఇ. నరసింహ, బి. రాములు ఎల్. దేవరాజ్. ఎన్. జంగయ్య, వెంకయ్య. ఎన్నిక సందర్భంగానిన్నజరిగిన సర్వసభ్య సమావేశానికి శ్రీ యం. ఇ ముత్తయ్య అధ్యక్షత వహించారు. పాఠశాల కార్యదర్శి అందచేసిన సంస్థ వార్షిక నివేదికను సమావేశ సభ్యులు ఆమోదించనమీదట సంస్థ నూతన పాలకవర్గానికి ఎన్నికలు జరిగాయి.

అమెరికా సహకారంతో మట్టి త్రవ్వకం యంత్రాల ఫ్యాక్టరీ స్థాపన

న్యూఢిల్లీ మే 19

వివిధరకాల భారీమట్టిత్రవ్వకంయంత్రాలు తయారుచేసే ఫ్యాక్టరీని నెలకొల్పే నిమిత్తం భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ అన్నపేరుతో ఒక ప్రభుత్వ సంస్థ సమోదు చేయబడింది దీనిప్రధాన కార్యాలయం బెంగుళూరులో వుంటుంది

ప్రముఖ అమెరికన్ సంస్థ మెస్సర్సు విటూర్నీ వెస్ట్రింగ్ హౌస్ కంపెనీ సాంకేతిక సహకారంతో ప్రైవేటు రంగ దేశంలో భారీ మట్టిత్రవ్వక యంత్రాలను వుత్పత్తిచేసే ఫ్యాక్టరీని నెలకొల్పుతుంది

కోలార్ బంగారు గనుల ప్రాంతంలో మైసూరు ప్రభుత్వం యిచ్చే 1600 ఎకరాల స్థలంలో కొత్తఫ్యాక్టరీ నివాస వాడ నిర్మించబడతాయి దీనికి అయ్యే రూ 10 50 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది

దేశంలో ఈ యంత్రాల గిరాకిని తట్టుకోడానికి హిందుస్థాన్ విమానాల కంపెనీ తాలూకు రైలు పెట్టెల నిర్మాణశాఖలో పనిచేసే సిబ్బంది సహాయంతో త్రవ్వకం పనిముట్లు తయారు చేస్తున్నారు ఈ శాఖ యిక కొత్తకంపెనీలో అంతర్భాగంగా పని చేస్తుంది

సరిహద్దు రోడ్డు నిర్మాణం ఇరిగేషను తదితర అభివృద్ధి ప్రాజెక్టుల కవసరమైన త్రవ్వకం పనిముట్లను ఈఫ్యాక్టరీ సమకూర్చగలదు అరిత్యా విదేశ మారక ద్రవ్యం కొంత ఆదాకాగలదు

యు. పి. యస్. సి. పరీక్ష వాయిదా

న్యూఢిల్లీ మే 19

కేంద్రప్రభుత్వంలో గుమాస్తాఉద్యోగాలకు అభ్యర్థులను ఎంచుకునేందుకు యీ యేడాది జూలై 10వ తేదీన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించ తలపెట్టిన పరీక్ష వాయిదా పడినదని, ఆపరీక్ష 1964 సెప్టెంబరు 14వ తేదీన జరుగుతు దనియూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషను నేడొక పత్రికా ప్రకటన చేసింది

ఈ కమీషను కార్యాలయానికి దరఖాస్తులు పంపుకోవలసిన గడువును 1964 ఏప్రిల్ 20 నుండి 1964 జూన్ 22 (విదేశాలనుంచి లేఖా అండ మాన్, నికోబార్ దీవులనుంచి దరఖాస్తులు పంపుకునేవారికిగడువు 1964 జూలై 6) వరకు పొడిగించారని పైపత్రికా టెంగు పరీక్ష వుండదని కూడా ఆప్రకటనలో వుంది.

చెకొస్లావేకియాలో అధికోత్పత్తి చేసే రైతులకు బోనసులు

ప్రాగ్, మే 19

చెకొస్లావేకియాలోసహకారక్షేత్రాలలోనూ, ప్రభుత్వ క్షేత్రాలలోనూ వ్యవసాయోత్పత్తిని పెంపొందించడానికై రైతులను ప్రోత్సహించే చర్యలు తీసుకుంటున్నారు

ప్రతి సహకార క్షేత్రమూ ఎక్కువ ఉత్పత్తి చేసేవారికి బోనసులిచ్చేందుకు కొంతడబ్బు ప్రత్యేకించాలి ఈసంవత్సరం పశుపోషణ. పాలఉత్పత్తిని ఎక్కువ చేయడం వ్యవసాయంలో ప్రధాన లక్ష్యంగావుంది. పాలుఎక్కువ ఉత్పత్తి చేసేవారికి సుమారు 25 కోట్లక్రౌన్లు బోనసులుగా యివ్వబడతాయి.

ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలలో పనిచేసేవారికిముఖ్యంగాట్రాక్టర్ డ్రైవర్లకు వేతనాలలో మార్పు తీసుకువస్తున్నారు.

ముఖ్యమైన పంటల దిగుబడిని ఎక్కువ చేసేవారికి కొత్తరకం బోనసులు చెల్లించబడతాయి. ఉదాహరణకు గత ఏడాది ఉత్పత్తి ప్రమాణాలకంటె ఈ ఏడాది పంట 5 శాతం ఎక్కువయితే రైతు ఒక్కంటికి పాలుకు 100 క్రౌన్లు (1.5 క్రౌన్లు ఒకరూపాయికి సమానం) బోనసు లభిస్తుంది. పాలు, కాయగూరల ఉత్పత్తిని ఎక్కువ చేసినవారికి కూడా బోనసు లివ్వబడతాయి.

ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలలో పనిచేసే సాంకేతిక నిపుణుల జీతాలు ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి పెరిగాయి.

కాయగూరలు పండించే వారికి ఆదివారాలు పనిచేస్తే వీరి కాలం అదనంగా బోనసులభిస్తుంది. వ్యవసాయరంగంలో పనిచేసే యితర వృత్తుల వారికి కూడా బోనసులు లభిస్తాయి.

ఈ చర్యలన్నిటవల్ల వ్యవసాయ రంగంలో పని చేసే వారి ఆదాయం ఎక్కువవుతుంది

సహకార క్షేత్రాలలో పనిచేసే రైతుల సాంఘిక భద్రతా వ్యవస్థలో కూడా కొన్ని ముఖ్యమైన మార్పులు చేయబడ్డాయి ఈ చర్యలవల్ల రైతుల సాంఘిక భద్రతా వ్యవస్థలూ పశ్చిమాలలోని కార్మికుల సాంఘిక భద్రతకూ మధ్యగల వ్యత్యాసాలు చాలావరకుతగ్గిపోతాయి. అంతేకాకుండా వ్యవసాయ రంగం వట్ల యువకులకూ, నిపుణులకు ఆసక్తి కలిగించి వారి సహకరించడానికి యీ చర్యలు తోడ్పడతాయి.

డెహ్రాడూన్ సైనిక కళాశాల ప్రవేశ పరీక్ష

న్యూఢిల్లీ మే 19

డెహ్రాడూన్‌లో రాష్ట్రీయ భారత సైనికకళాశాలలో అభ్యర్థులను ప్రవేశపెట్టుకోటానికి, ఆగస్టు 20, 21 తేదీలలో వివిధ కేంద్రాలలో పరీక్ష జరుగుతుంది దీనిలో లిఖితపరీక్ష వైద్యపరీక్ష పరీక్షలు వుంటాయి ఈ పరీక్షలలో అర్హతపొందిన అభ్యర్థులు వారికి నిర్దేశించిన సైనిక ఆసుపత్రులలో వైద్య పరీక్షకు హాజరు కావాలి వైద్య పరీక్ష రీత్యా తగినవన్నవారిని మాత్రమే అఖరికి ఎన్నికచేయటానికి యోచిస్తారు.అఖరున ఎన్నికచేసినవారి పేర్లను రాష్ట్రపతిభవనానికి తెలుపుతారు రాష్ట్రీయ భారత సైనిక కళాశాల ప్రిన్సిపాల్ ఆ అభ్యర్థులను కళాశాలలో ప్రవేశించమని కోరుతూ లేఖలు పంపుతారు

దరఖాస్తుదారుల తల్లిదండ్రులు లేదా గార్డియన్లు వారి రాష్ట్రంలో వుంటే ఆ రాష్ట్రం ప్రధాన కార్యదర్శికి 1964 జూలై 15 లోగాచేట్టుగా నిర్దిష్ట ఫారాలపై దరఖాస్తులను రెండేసి కాపీలు పంపాలి. యీ కళాశాలలో ప్రవేశపరోరే అభ్యర్థుల వయస్సు 11 యేళ్ళకు తక్కువగా వుండరాదు అంటేగాక 1955 జనవరి 1వ తేదీకి వారివయస్సు 12 యేళ్లు వుండరాదు వయస్సు నిబంధనలను సడలించరు

ఈ శిక్షణకోర్సును గురించిన వివరాలనూ నమూనా పరీక్ష పత్రాలనూ దరఖాస్తుఫారాలనూ, రాష్ట్రీయభారత సైనిక కళాశాల ప్రిన్సిపాల్ నుంచి ఆయా రాష్ట్రప్రభుత్వాల అడ్మినిస్ట్రేషన్ల శాఖాలకు అధికారులనుంచి పొందవచ్చును.

ఆంధ్ర పదేశ్‌లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జనరల్ ఎడ్మినిస్ట్రేషన్ (పొలిటికల్-'బి') డిపార్టుమెంటు: హైదరాబాదు -22 నుంచి వీటిని పొందవచ్చును.

సిగరెట్ల ఫ్యాక్టరీ లైసెన్సు రద్దు

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, మే 19

గుంటూరులోని మెసర్సు నరహరి చౌదరి అండ్ కంపెనీకి జారీ అయిన సిగరెట్ల ఉత్పత్తి లైసెన్సును కేంద్ర ప్రభుత్వం రద్దుచేసింది

ఈ సంస్థకు 1955లో లైసెన్సు జారీ అయినప్పటికి సిగరెట్ల ఉత్పత్తి సంబంధించిన యంత్ర పరికరాలను అమర్చడంలో ఏమీ పనిజరగనట్టు తెలియవచ్చింది.

కొత్త లైసెన్సులు

ఆంధ్ర ప్రదేశ్ లోని కొన్ని కెమికల్స్‌ను తయారు చేయడానికై కేంద్ర ప్రభుత్వం రెండు కొత్త లైసెన్సులను ఈ నెలలో జారీచేసింది.

తణుకులోని ఆంధ్రా సుగర్స్ లిమిటెడ్ సంస్థకు జారీ అయిన లైసెన్సు దృష్ట్యా ఏడాదికి 12 వేల టన్నుల సోడియం ఎసిటేట్‌ను ఉత్పత్తి చేస్తుంది మద్రాసులోని మెసర్స్ ఫుడ్స్‌ఫాట్స్ అండ్ ఫెర్టిలైజర్సు సంస్థరాష్ట్రంలో ఒక పరిశ్రమను నెలకొల్పి ఏటా 3 వేల టన్నుల కొప్పువిదార్థంలో కూడిన ద్రావకాలను 3860 టన్నుల గ్లిసరిన్‌ను ఉత్పత్తి చేస్తుంది.

హైదరాబాదు సంస్థ

యాజ్ బెస్టాజ్ సిమెంట్ అనుబంధ సామగ్రిని ఉత్పత్తి చేయడానికి పంజాబ్‌లో పరిశ్రమను నెలకొల్పేందుకు హైదరాబాదు సంస్థకు ప్రభుత్వ అనుమతి లభించింది.

ఈ సంస్థ వనస్థలినగర్ లోని మెసర్స్ హైదరాబాద్ యాజ్ బెస్టాజ్ సిమెంట్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ సంస్థ ఈ సంస్థ ఏటా 36 వేలటన్నుల యాజ్ బెస్టాజ్ సిమెంట్ రేకులు, 6 వేల టన్నుల ప్రెషర్ పైపులు. తత్సంబంధమైన ఇతర సామగ్రిలను ఉత్పత్తిచేయడానికై పంజాబ్‌లోని గుర్గాన్ జిల్లా పల్లజ్ మర్ లో పరిశ్రమను నెలకొల్పేందుకు ప్లానులను తయారుచేసింది.

విమాన ప్రమాదంలో ఇద్దరు ఆఫీసర్ల మృతి

న్యూఢిల్లీ, మే 19

ఫ్లయింగ్ ఆఫీసర్ డి. ఎస్. ధిల్లాన్ ఫ్లైట్ ఆఫీసర్ ఎస్. ఎస్. సంధూలు విమాన ప్రమాదంలో మరణించారని, తెలియజేసేందుకు భారత ప్రభుత్వం విచారిస్తోందని రక్షణ మంత్రిత్వశాఖ యీవాళ్లోక పత్రికా ప్రకటన చేసింది.

వారి కుటుంబాలకు యీ వార్త తెలియజేశారు. విమానప్రమాద కారణాలను గురించి దర్యాప్తు జరిపేందుకు ఒక సంఘం నియమించబడింది.

గగన పరిధి దాటివస్తే విమానాల కూల్చివేత

అమెరికాకు కంబోడియా ప్రభుత్వ హెచ్చరిక

నామపెన్, మే 19 (రాయిటర్)

కంబోడియా గగన పరిధిని ఉల్లంఘించినా, కంబోడియా ప్రాంతంపై దాడి చేసినా, ఏవిమానాన్నైనా కూల్చివేయగలమని కంబోడియా నిన్నఅమెరికాను హెచ్చరించింది

దాడి చేసిన విమానాలను అమెరికన్లు నడుపుతున్నప్పటికీ తాము లెక్కచేయడం జరగదని కంబోడియా హెచ్చరించింది

ప్రభుత్వ హెచ్చరికను నిన్న కంబోడియన్ రేడియో ప్రసారం చేసింది కంబోడియా పరిపాలనలో ప్రత్యేకంగా గాని, పరోక్షంగాగాని జోక్యం చేసుకుంటే తాము సహించేది లేదని కూడా ప్రకటనలో పేర్కొన్నారు

అరబ్ రిపబ్లిక్‌కు రష్యా ఆయుధాలు కృశ్చేవ్ హామీ

కైరో, మే 19 (రాయిటర్)

అవసరమైతే ఆయుధాలను సరఫరా చేయగలమని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ నిన్న ప్రెసిడెంట్ నాసర్‌కు, ఇతర అరబ్‌రిపబ్లిక్ నాయకులకు ఒక విందు సందర్భంలో హామీ ఇచ్చారు.

నెల్లిపాకలో మాధ్యమిక పాఠశాల స్థాపనకు నిర్ణయం

(ఆంధ్రభూమి విలేకరి)

భద్రాచలం, మే 19

భద్రాచలం సమితి సర్వసభ్య సమావేశం సమితి అధ్యక్షుడు శ్రీ పి. రామమోహన్ రావు అధ్యక్షతన జరిగింది

ఈ ప్రాంతాలలో చిన్న నీటివనరుల అభివృద్ధి కార్యక్రమాల కొరకు రూ 1 1/2 లక్షలు ప్రభుత్వంనుండి అప్పుగా తీసుకోకుటకును, యిచ్చటకు సుమారు 9 మైళ్ళ దూరంలో యున్న నెల్లిపాక గ్రామంలో మాధ్యమిక పాఠశాలను స్థాపించుటకును తీర్మానించారు, పాఠశాలను స్థాపించటానికి 5 వేల రూపాయలను, నెల్లిపాక గ్రామస్థులు 5 ఎకరాల భూమిని విరాళంగా యిచ్చారు.

సాంకేతిక శిక్షణ కార్యక్రమాల విస్తరణ

న్యూఢిల్లీ మే 19

సాంకేతిక శిక్షణ కార్యక్రమాల సంఖ్యను రెట్టింపుకు పెంచడానికి ఉద్యోగ సదుపాయాలు శిక్షణ వ్యవహారాల డైరెక్టరు కార్యాలయం పథకాలు రూపొందిస్తున్నదనీ, ఇంతవరకూ ప్రభుత్వంచేపట్టసాహసించనితర అంశాలలో కూడ శిక్షణ గరపడానికి ఆ కార్యాలయం తలపెట్టినదనీ, ఫలితంగా సాంకేతిక సిబ్బంది, అంగబలాలపై వత్తిడి కొంచెం పెరుగగలదనీ కేంద్ర కార్మిక ఉద్యోగ కల్పన శాఖామంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య వృత్తి శిక్షణ వ్యవహారాల జాతీయ మండలి సమావేశంలో ఉపన్యసిస్తూ తెలియ చేశారు.

శిక్షణ సంస్థలలో శిక్షణ పొందుతున్న వారి శక్తి సామర్థ్యాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం వివిధ చర్యలు తీసుకోడానికి నిర్ణయించినదనీ, ఈ శిక్షణ కార్యక్రమాలకు ఉమేజువారి శిక్షణ కార్యక్రమాలతో సన్నిహిత సంబంధం వున్నందున. ఉమేజు వారిలో శిక్షణ ప్రమాణాలు పెంపొందించడానికి పరిశ్రమల వారు కూడ గట్టి కృషి చేయాలని శ్రీ సంజీవయ్య చెప్పారు. అందువల్ల పరిశ్రమల వారు తమ సంస్థలలో సముచితమైన శిక్షణ సంస్థలను నెలకొల్పడం అత్యవసరమనీ, ఉమేజు వారిలకు సరైన శిక్షణ లభించేట్లు చూడాలని కూడ శ్రీ సంజీవయ్య సూచించారు అంటే ఉత్పత్తి కార్యక్రమాలలో శిక్షణ కార్యక్రమం ఒక భాగమని పరిశ్రమలవారు గుర్తించాలనీ శిక్షణ ప్రమాణాలు పెంపొందితేతప్ప ఉత్పత్తుల ప్రమాణం పెరగదన్న ప్రధానాంశాన్ని పరిశ్రమలవారు దృష్టిలో పెట్టుకోవాలనికూడా ఆయన చెప్పారు.

వివిధ వృత్తులకు సంబంధించిన ప్రత్యేక సంఘాల సలహా సంప్రదింపులతో రూపొందించిన పాఠ్య ప్రణాళిక ఈ సమావేశం ముందువుంచడం జరిగినదనీ అనుమానాలలోని ప్రతినిధులు వివిధ పరిశ్రమలకు చెందిన నిపుణులు అయినందున, పాఠ్య విషయాలు తయారు చేయడంలో శిక్షణ సంస్థలకు వారు సహాయ పడటాన్నిబట్టి పరిశ్రమల వారు శిక్షణ కార్యక్రమాలకు అత్యంత ప్రాముఖ్యం ఇస్తున్నట్లు వ్యక్తిమౌతున్నదన్నారు శ్రీ సంజీవయ్య.

దేశంలో సాంకేతిక సిబ్బంది కొరత ముఖ్యంగా నిపుణ కార్మికుల స్థాయిలో మరి ఎక్కువగా వున్నందున, హెచ్చు మందికి శిక్షణయిచ్చి తయారు చేయకపోతే పారిశ్రామిక పురోభివృద్ధి కృషి కుంటువడగలదు అనికూడ ఆయన చెప్పారు

ఈ నెల పారిశ్రామిక పైపుణ్య మాసోత్సవంగా పరిగణించి నిర్వహిస్తున్నామనీ అన్ని రాష్ట్రాలలోని శిక్షణ సంస్థలలో మాహోటీ జరపామనీ, జాతీయ స్థాయిల్లో పిట్టల్లు, మెషినిస్టులలో ఉత్తమ విద్యార్థులను ఎంచుకోడానికి బొంబాయిలో జాతీయ పోటీ నిర్వహించబడినదనీ, వారికి మన దేశంలోనే మరో 9 నెలల పాటు ఉన్నత శిక్షణ యిస్తారనీ, తర్వాత మూడు నెలలపాటు శిక్షణకు అమెరికా పంపుతారనీ ఈ పోటీలు యిక ప్రతి ఏడూ జరుగుతాయనీ, యిలా వారి పైపుణ్యాన్ని పెంపొందించడానికి విశేషంగా తోడ్పడగలదనీ శ్రీ సంజీవయ్య చెప్పారు,

శ్రీ పి.వి.జి రాజుకు చికిత్స: ఒక సూచన

హైదరాబాద్, మే 18

హైదరాబాద్ శ్రీ సాయి సమితికి చెందిన నారాయణ్ స్వామిజీ ఇలా వ్రాస్తున్నారు, రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి.వి.జి రాజు పరిస్థితి ప్రజలను కలతపరుస్తున్న

వాణిజ్య భూమి

నగర స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారంలో మాంద్యం

హైదరాబాద్, మే 19

హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజిలో నేడు కూడా వ్యాపారం మందకొడిగానే సాగింది. వ్యాపారస్తులు చాలా జాగ్రత్తగా ఉన్నందువల్ల ఒక కంపెనీ వాటాలు మాత్రమే చేతులు మారాయి. నిన్న ముగింపు సమయాన ఉన్నధర 84-25 కంటె సిర్పూర్ పేపర్ ప్రిఫరెన్స్ వాటాలధర నేడు 25 నయా పైసలు పెరిగింది. మిగతా కంపెనీల వాటాల ధరలో మార్పులేదు.

ముగింపు ధరలు

అజమ్‌జాహి 50-00, డి. బి. ఆర్ 78-00, యం. యస్ కె 1-50 సిల్క్ 8-32, ఉస్మాన్ షాహి 42-00 సూర్యలక్ష్మి 10-00, ఎమ్మెగ్ నూర్ స్పిన్నింగు 50-00 సిర్పూర్ పేపర్ 12-37, కెమికల్ ఫారం 28-00, కెమికల్ ఫెర్టిలైజర్స్ 9-00, బయోకెమికల్స్ 4-06, నిజాం సుగర్ 55-00, సింగరేణి 9-75 వజీర్ సుల్తాన్ 35-37, తుంగభద్ర 9-00, రోలర్ ఫ్లోర్ 4-81, ఆస్బెస్టాస్ సిమెంట్ 22-00, పాటరీస్ 12-00, వజ్రాం సిమెంట్స్ 100-00, ఇండియన్ డెటోనేటర్స్ 100-00, ఆటోఫిన్ 50-00 అల్విన్ మెటల్స్ 12-00, హైదరాబాద్ కన్‌స్ట్రక్షన్ 81-00, మోపెడ్స్ ఇండియా 5-00

ప్రిఫరెన్స్:- నిజామ్ సుగర్ 5 శాతం 18-10, 4 శాతం 14-30, సిర్పూర్ పేపర్ 6 శాతం 84-00 సిర్పూర్ 6 శాతం 125-00 వజీర్ సుల్తాన్ 7 శాతం 95-00, ఎమ్మెవమార్ స్పిన్నింగు 9-3 శాతం 50-00, సూర్యలక్ష్మి 9-5 శాతం 10-00. ఎన్. ఎస్ రైల్వేస్ శాతం 210-00, 3 శాతం 24-00,

సెక్యూరిటీలు, రుణాలు:- ఆంధ్రప్రదేశ్ రుణం 4 1/2 శాతం 1974-99-81, ఆంధ్రప్రదేశ్ రుణం 4 1/4 శాతం 1970-98-12, 1972-97-75, ఆంధ్రప్రదేశ్ రుణం 4 శాతం 1967-97-00, 1968-97-00, 1968-97-00, 1971-96-50 హైదరాబాద్ స్టేట్ 0-30 4 శాతం 1967, 97-00, 1968, 97-00, ఎలక్ట్రిసిటీ బాండ్లు; ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ బాండ్లు 4 1/4 శాతం 1970, 92-00.

మద్రాస్ మార్కెట్

మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం నేడు మందకొడిగా సాగింది ఒకటి లేక రెండుకంపెనీల వాటాలు తప్ప మిగతా వాటిధరలలో మార్పులులేవు.

ఆకుతోటలలో కన్సాలిడేటన్ కాఫీ వాటాలధర అన్నిటికంటె అల్ప స్థాయిలో ఉన్నది. టెక్స్‌టైల్స్‌లో లోగడ ముగింపుధర స్థాయిలో సౌత్ ఇండియా విస్కోస్ వాటాలు అమ్మడు పోయాయి

ముగింపుధరలు

దక్కన్ సుగర్స్ 11-52 బ్లూమౌంటైన్స్ 2-37. కొచ్చిన్ మలబార్ 6-45, కన్సాలిడేటెడ్ కాఫీ 22-00, టవర్ లానీవాలి 3-55. పెరియకరమలై 3-46, లక్ష్మి 131-00, మధుర 33-00 సౌత్ ఇండియా విస్కోస్ 119-00, తిరువాన్కూరు రేయాన్స్ 21-50 అల్యూమినియం ఇండస్ట్రీస్ 20-03 అశోక్ లీలాండ్స్ 6-95, బాల్మియా సిమెంట్స్ 18-10, ఇండియా సిమెంట్స్ 5-52, మెట్టూర్ కెమికల్స్ 18-25

రొక్కం జాబితా

సెక్యూరిటీలు:- భారత ప్రభుత్వ రుణాలు 4 1/2 శాతం (1983) 98-85, 4 1/2 శాతం (1986) 99-90, మద్రాస్ ప్రభుత్వ రుణాలు 4 1/4 శాతం (1970) 98-72; 4 1/4 శాతం (1972) 97-77; 4 1/2 శాతం (1974) 99-00.

బ్యాంకులు:- ఇండియన్ బ్యాంకు 151-00; ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు 134-00; పంజాబ్ నేషనల్ బ్యాంకు 19-0

షుగర్స్:- ఆంధ్రా 13-29 కావేరి 100-00. ఇ ఐ డి 35-50 కె సి పి 24-00 మైసూర్ 28-33 రబ్బర్ కోటలు.- కైలాస్ 5-97 మలంకర 16-37 రాజశ్రీ 21-55 వైకుండం 35-10

తేయాకుతోటలు - దేవబోలా 24-08, హైలెబురియా 13-25. హైల్యాండ్స్ 15-50 నాన్‌సుచ్ 22-20 పార్క్ సైడ్ 25-73 పిర్ మేడ్ 21-25 యునైటెడ్ నీలగిరి 3-22

కాఫీతోటలు:- కాఫిల్యాండ్స్ 17-65 రాజేంద్ర 10-42 బట్టలమిల్లులు:- ఆంగ్లో ఫ్రెంచ్ 153-00 బెంగుళూరు వుల్లెన్ 252-00 బకింగ్ హామ్ 270-00. కోయంబత్తూర్ కాటన్ 155-0, కోయంబత్తూర్ ఎయోనీర్ 251-50 ధనలక్ష్మి 142-0 గోవాలా 9-85 మెట్టూర్ 286-00 సిమియర్ 281-00 రాజలక్ష్మి 91-00 వసంత 250-00, వెంకటేశ్ 150-00. లక్ష్మి ఎ) 70-62

సిమెంట్స్:- ఒరిస్సా 13-40

కెమికల్స్:- ఫ్యాక్టస్ 5-10; తిరువాన్కూర్ కెమికల్స్ 18-37

రవాణా:- స్టాండర్డ్ మోటార్స్ 10-12; ట్రాక్టర్ ఇన్వెస్ట్‌మెంట్ 201-00

తదితర కంపెనీలు బిన్ని 271-60, కార్పొరండమ్ 177-20; మద్రాస్ రబ్బర్ 13-03, పారీస్ కన్‌ఫెక్షనరీ 3-00 రాలిస్ ఇండియా 119-00, చెక్ టూల్స్ 142-50; యునైటెడ్ బ్రెవరీస్ 33-00; వెస్ట్‌కోస్ ఇండియా ప్లైవుడ్ 200-00.

కలకత్తా మార్కెట్

కొత్త వాటాల కొనుగోలుకు వ్యాపారులు విముఖంగా ఉండడం వల్ల ప్రోత్సాహం ఏమీ లభించక కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజిలో నేడు కూడా వ్యాపారం నిర్జీవంగా సాగింది పరిమిత వ్యత్యాసాలలోనే ధరలు హెచ్చుతగ్గులు కావడం వల్ల లోగడ వాటిల్లినవన్నీ నిర్ణీత కంపెనీలు కొన్ని కొంతవరకు పూడ్చుకున్నాయి.

ముగింపు ధరలు

బెల్లించిన సెక్యూరిటీలు:- బిర్లా 30-06. డన్‌లప్ 33-75 ఓరియంట్ పేపర్ 35-60. గెస్ట్‌కీన్ 23-69. హింద్ మోటార్స్ 18-09, ఇండియన్ అల్యూమినియమ్ 30-05 ఇండియన్ కాపర్ 3-28 ఇండియన్ బ్రస్ 24-32 జె. కె. కాటన్ 10-69 శ్రీ గోపాల్ 25-06 కేశోరామ్ ఇండియా 2-37 ఒరిస్సా సిమెంట్ 13-00, రోహటాస్ ఇండియా 11-00 టెక్స్టు మిషనరీ 27-45

బెల్లించని సెక్యూరిటీలు:- 3 శాతం రు 30 1986....67-80, 3 శాతం రు 30 64/68- 98-02, 3 శాతం 70/7....90-53, 4 శాతం రు 30 1969....9-65. 4 శాతం రు 30 1972 ....100-10. 4 శాతం పశ్చిమ బెంగాల్. రుణం 1967....99-03

బ్యాంకు:- యునైటెడ్ (పరిరూపాయలు) 7-44, కాటన్ ఒరిస్సా 6-87, బొగ్గుగనులు శ్రీ మహాశాలి 3-50

జనపవారమిల్లులు:- బడ్జి 120-00. చాంప్ దాని 22-06. ఫోర్టువిలియమ్ 22-19. గాంజెస్ 13-37, కిన్ సన్ 117-00, శాలిమర్ల 8-26, న్యూ సెంట్రల్ 15-94.

ఇంజనీరింగ్:- భారత్ బాల్ బేరింగ్ 12-00, ఎసార్ట్స్ 17-79. జె 18-00 మార్టిన్ 8-12.

తదితర కంపెనీలు: మెట్ కాల్ రేషన్ 6-69, దాల్మియా 14-44, సోప్ వాలి 4-16, బెంగాల్ కెమికల్స్ 97-00, కెమికల్స్ ఫ్యాక్టరీస్ 11-81, అమెరికన్ రెఫ్రిజరేటర్ 7-19, ఏషియన్ రిఫాక్టరీస్ 11-25, ఏషియాటిక్ ఆక్సిజన్ 9-87, బి ఐ సి 9-62, గుడ్ ఇయర్ 21-69, ఇండియా అల్యూమినియం 12-37, ఇంపీరియల్ టొబాకో 10-25. ఇండియన్ కార్బన్ 12-00, ఇసాన్ హులైన్ 12-25, జాలైన్ 70-00, జె. కె సింథెటిక్ 11-44, మార్టిన్ బర్న్ 26-25. నేషనల్ టొబాకో 11-6 ఫిలిప్స్ కార్బన్ 10-37 యూనియన్ కార్బైడ్ 30-25 ఇండియా పేపర్ పల్ప్ 19-44 శేషశాయి 6-75 సిర్పూర్ 11-19 టిటాగర్ 14-19 మైదాన్ పూర్ జమిందారీ 18-25.

హైదరాబాద్ నూనె గింజల మార్కెట్

హైదరాబాద్ మార్కెట్‌లో వేరుశనగనూనె జూన్ ఆగస్టు వాయిదా వ్యాపారంలో వేరుశనగ పిండి వ్యాపారంలో జరగలేదు

రోజు ధరలు:- అముదాలు 66-00 అముదం 13-50, వేరుసెనగ 90-00. వేరుసెనగనూనె 21-20 వెరుసెనగపిండి 20-50

వాయిదా ముగింపు 240-25. పిండి జూలై వాయిదా ధర 451 వద్ద స్థిరపడింది అవిశగింజలు జూన్ వాయిదా ధర 42-75 వద్దను. ఆముదాల జూలై వాయిదాధర 105-50 వద్దను స్థిరపడింది.

బొంబాయి పతి

బొంబాయి మార్కెట్‌లో పతి వాయిదా వ్యాపార పరిస్థితి నేడు కొంత మెరుగుపడింది ఐ సి. సి మొగలాయి జర్లా ఆగస్టు వాయిదా ముగింపుధర 726-75 మే వాయిదా ముగింపుధర 725-00.

నగర మార్కెట్

కొత్తూరి సీతయ్య గుప్త

ఫోన్ : 41255

100 కిలో గ్రాముల తూకం

మంగళవారం 19-6-64

తెల్ల జొన్నలు	56-00 58-00
చట్టి జొన్నలు	48-00 49-00
పచ్చ జొన్నలు	43-00 44-50
పసుపు	140-00 150-00
పెద్ద కందులు	82-00 85-00
ఎర్ర కందులు	75-00 81-00
పెసలు	77-00 82-00
మినుములు	65-00 70-00
సెనగలు	60-00 65-00
ఉలవలు	37-50 38-50
శెల్లం	60-00 73-00
మిర్చి	160-00 200-00
కొత్త చింతపండు	77-00 90-00
ఉల్లిగడ్డ	13-00 15-00
బి. గోధుమలు	55-00 65-00
ఎ. గోధుమలు	— —
మా. గోధుమలు	74-00 75-00
కుసుమలు	68-00 69-00
నువ్వులు	130-00 140-00
యిలాతివలుకు	90-00 95-00
పెద్దయిలాతి	122-00 126-00
ఆముదాలు	84-00 86-00
పత్తిగింజలు	35-00 42-00
మూసె	21-37 —
పెద్ద కందిపప్పు	105-00 110-00
చిన్న కందిపప్పు	104-00 106-00
మినప పప్పు	92-00 94-00
పెసర పప్పు	110-00 112-00
సెనగ పప్పు	74-00 78-00
నీరుసెనగ పప్పు	89-00 90-00
లంక పప్పు	73-00 74-00
ధనియాలు	168-00 172-00
ఇలాతికాయ	73-00 —

బొంబాయి మార్కెట్

మంగళవారం మే 19

బులియన్ వెండి రేటు	2558-00
పుదీన	86-00
వాదరసం	21 50
కర్పూరం	29-00
లవంగాలు	300-00
రాగితుక్కు	675-00
సీసం	280-00
తగరం	292-00
తుత్తునాగం	300-00

నూనెగింజలు రేటు

వేరుసెనగ పెద్దది నిజాం	55-50
	56-50
కోరమాండల్ రేటు	58-25
అవిసె పెద్దవి	44-50
చిన్నవి	43-25
ఆముదాలు (మద్రాసు). పెద్దవి	34-00
	32-75
వేరుసెనగనూనె రేటు	21-80
అవిసె నూనె	18-00
ఆముదం మొదటిరకం	16-00
రెండవ రకం	13-45
కొబ్బరినూనె	27-87
మిరియాలు	178-00

కౌన్సిల్ ఎన్నికలు

(1 వ పేజీ తరువాయి)

25వ తేదీ తుది గడువు.

వచ్చేనెల 16వ తేదీ పోలింగ్ జరుగుతుంది.

రాష్ట్ర శాసన మండలిలో ఆయా నియోజక వర్గాలను ప్రతి రెండు సంవత్సరాలకు ఏర్పడే ఖాళీలలో సభ్యులను ఎన్నుకునే నిమిత్తం త్వరలో ఎన్నికలు జరుగుతాయి. ఖాళీల వివరాలను పేర్కొంటూ అధికార ప్రకటన వెలువడింది.

కృష్ణాస్థానిక సంస్థల నియోజకవర్గం 2 నెల్లూరు స్థానిక సంస్థలు-2. గుంటూరు స్థానిక సంస్థలు-2 మహబూబ్ నగర్ స్థానిక సంస్థలు 2 హైదరాబాద్ స్థానిక సంస్థలు 2. మెదక్ స్థానిక సంస్థలు-1, ఖమ్మం స్థానిక సంస్థలు-1, రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం - తూర్పు (నెల్లూరు, చిత్తూరు జిల్లాలు) 1, రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం పశ్చిమ (కర్నూలు, కడప అనంతపురం జిల్లాలు) 1. రాయలసీమ ఉపాధ్యాయుల నియోజకవర్గం (తూర్పు నెల్లూరు, చిత్తూరు జిల్లాలు) 1, రాయలసీమ ఉపాధ్యాయుల నియోజకవర్గం (పశ్చిమ కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలు) 1

స్థానిక సంస్థల నియోజక వర్గాలకు జరిగే ఎన్నికల కార్యక్రమం: ప్రకటన ప్రచురణ 12-5-1964, అభ్యర్థిత్వాలను దాఖలుచేయడానికి ఆఖరు తేదీ 19-5-64 అభ్యర్థి పత్రాల పరిశీలన 21-5-64. అభ్యర్థి పత్రాలను ఉపసంహరించుకోడానికి చివరిరోజు 25-5-34 అవసరమైతే పోలింగ్ జరిగే తేదీ 15-6-64 ఎన్నికలు ముగించవలసిన తేదీ 18-6-64.

పట్టభద్రులు, ఉపాధ్యాయులనియోజక వర్గాలకు దిగువ కార్యక్రమం ప్రకారం ఎన్నికలు జరుగుతాయి. ప్రకటనలు ప్రచురణ 10-6-64. అభ్యర్థిత్వాలను దాఖలు చేసుకోవడానికి ఆఖరు తేదీ 17-6-64. అభ్యర్థి పత్రాల పరిశీలన 19-6-64 అభ్యర్థి పత్రాలను ఉపసంహరించుకోవడానికి చివరి రోజు 22-6-64 అవసరమైతే పోలింగ్ జరిగే తేదీ 12-7-64 ఎన్నికలు పూర్తిచేయవలసిన తేదీ 15-7-64

అమెరికా ప్రదర్శనలో భారత పెవిలియన్ పట్ల ప్రజల ఆసక్తి

న్యూయార్క్, మే 19

న్యూయార్క్ ప్రపంచ ప్రదర్శనంలోని భారతీయ పెవిలియన్ ఆసాన్ని విశేషంగా ఆకర్షిస్తున్నది. వాణిజ్య సంబంధమైన సమాచారానికికూడా ఇతోధికంగా విజ్ఞప్తులు వస్తున్నాయి. సైకిళ్ళు, యంత్ర పరికరాలు, కుట్టు మిషన్లు, ఎలక్ట్రికల్ సామగ్రి, మోటారుకారు విడిభాగాలు, ట్రాన్సిస్టర్లు చాలా మందినిఆకర్షిస్తున్నాయి



గన్‌ఫౌండ్రీలో జరిగిన ఒక ఉత్సవంలో మునిసిపల్ పరిపాలనాశాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకటరామయ్య హైదరాబాద్ కార్పొరేషన్ శ్రవ్య దృశ్య ప్రచార పథకానికి ప్రారంభోత్సవం జరిపినప్పటి దృశ్యం.

వచ్చే నెల 28న నగరంలో పోలింగ్

వివిధ నియోజకవర్గాలకు రిటర్నింగ్ ఆఫీసర్ల నియామకం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు మే 19

హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో వచ్చేనెల 28వ తేదీ ఉదయం 8 గంటల మొదలు సాయంత్రం 4 గంటలవరకు పోలింగు జరపడానికి నిర్ణయించారు.

ఎన్నికల నిర్వహణకు సంబంధించి మునిసిపల్ కమిషనర్ శ్రీ అజిత్ సింగు నేడు అనేక ప్రకటనలు జారీ చేసారు

నామినేషన్ స్వీకరణకు కమిషనర్ 11 మంది రిటర్నింగు ఆఫీసర్లను 14 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించారు.

దోమలగూడ కవాడిగూడ, ముషీరాబాద్, జమిస్తాన్‌పూర్, చిక్కడపల్లి, అంబర్ పేట కుర్మిగూడ నియోజకవర్గాలకు సంబంధించిన నామినేషన్లను కార్పొరేషన్ పాత్ సెక్షన్‌లో దాఖలు చేయాలి.

లింగంపల్లి, నారాయణగూడ హిమాయత్‌నగర్, గుల్‌జార్, సుల్తాన్ బజార్, ఇసామియాబజార్, గౌలిగూడ జాంబాగ్, నియోజకవర్గాల నామినేషన్లను ఇంజనీరింగు సెక్షన్‌లో దాఖలు చేయాలి.

గాంధీభవన్ గన్‌ఫౌండ్రీ, ఖైరతాబాద్, సోమాజీగూడ, సనత్‌నగర్, జూబ్లీహిల్స్, గోల్కొండ నియోజకవర్గాల నామినేషన్లను లక్డీకాపూల్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్‌లో స్వీకరిస్తారు

ఆగాపురా మల్లేపల్లి, నాంపల్లి, అసిఫ్‌నగర్, కార్వాన్, రాజేంద్రనగర్ ఖాన్ పేట ముషీరాబాద్ నియోజకవర్గాల నామినేషన్లు ఉప్పల్‌లోని పబ్లిక్ హెల్త్ విభాగం 4వ సర్కిల్ కార్యాలయంలో దాఖలు చేయాలి.

మంగళహాట్ గోషామహల్, అమ్మోజాత్‌బజార్ యాకుత్‌పురా, ధూల్‌పేట్, నిజ్జంబర్ బజార్, అఫ్‌జల్‌గంజ్ బేగంబజార్ నియోజకవర్గాల నామినేషన్లు కార్పొరేషన్ కార్యదర్శి కార్యాలయంలో స్వీకరిస్తారు

సికింద్రాబాద్, చంచల్‌గూడ, ఆజంపురా, యాకూత్‌పురా, దబీర్‌పురా జనగాం పేట, బాలాపూర్ నియోజకవర్గాలకు కార్పొరేషన్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ కార్యాలయంలో నామినేషన్లు దాఖలుచేయాలి.

ఈబజార్, మైసారం, ఉప్పుగూడ బజార్, దూద్‌బౌలి, హుసేనిఆలం కాజీపురా నియోజకవర్గాల నామినేషన్లు కార్పొరేషన్ పన్నుల విభాగం కార్యాలయంలో స్వీకరిస్తారు.

హైకోర్టు బేలాపురా, చార్‌మహల్ దారుల్‌షఫా పత్తర్‌ఘట్టా, మొగల్‌పురా, పాతబస్తీ నియోజకవర్గాలకు కార్పొరేషన్ లైసెన్సింగు కార్యాలయంలో నామినేషన్లు దాఖలు చేయాలి.

సికింద్రాబాద్ డివిజన్‌లోని 24 నియోజకవర్గాలకు సంబంధించిన నామినేషన్లను సికింద్రాబాద్ డివిజన్ కార్యాలయంలో స్వీకరిస్తారు.

నామినేషన్లు దాఖలు చేయడానికి ఈ నెల 27వ తేదీ తుది గడువుగా నిర్ణయించారు

ఎన్నికల చిహ్నాల కేటాయింపు గురించి కమిషనర్ మరొక ప్రకటన జారీచేసారు. కాంగ్రెస్, కమ్యూనిస్టు స్వతంత్ర, మజ్లిస్ పార్టీలకు వాటి శాశ్వత చిహ్నాలను కేటాయించారు ఇతరులు ఉపయోగించదగిన చిహ్నాలు సైకిలు ఒంటె గుర్రము, వట్టిపాత్ర రైలింజను, ట్రాను, పార, పిచ్చుక: రెండాకులు.

పాకిస్తాన్‌కు పెక్కుసార్లు వెళ్ళవలసి రావచ్చునని షేక్ అబ్దుల్లా వివరణ

శ్రీనగర్, మే 19

పాకిస్తాన్‌కు ఒకసారి వెళ్ళగానే తన అభ్యర్థం సాధింపబడక పోవచ్చునని, తాను మళ్ళీ పాకిస్తాన్‌కు వెళ్ళవచ్చునని షేక్ అబ్దుల్లా నేడు అన్నారు.

నేను న్యూఢిల్లీ రావల్పిండి మధ్య అటూ ఇటూ తిరగవలసిరావచ్చు, అని ఆయన అన్నారు.

కృశ్చేవ్ బసచేయనున్న భవనం ప్రేల్చివేయాలని యత్నం

ఆసో మే 19

వచ్చేనెలాఖరున కృశ్చేవ్ నార్వేలో అధికారపర్యటన పై వచ్చినప్పుడు మకాం చేయనున్న రాయల్ స్టేట్ ను ప్రేల్చివేయడానికి జరిగినప్రయత్నాన్ని పోలీసులు నేటి ఉదయం విఫలంచేశారు భవనం మూలనుండి పదుగ జాలు దూరంలో శక్తివంతమైన పేలుడు పదార్థాలను పోలీసులు పట్టుకొన్నారు,

ఇండియా-ఫిలిప్పీన్స్ వాణిజ్య చర్చలు

మనిలా, మే 19

గతఫిబ్రవరిలో ఇండియా- ఫిలిప్పీన్స్ కుదుర్చుకున్న వాణిజ్య మెమొరాండం అమలుకు ఉభయదేశాలు నిన్న చర్చలు ప్రారంభించాయి.

భీమేశ్వరాలయానికి జాతీయ ప్రాముఖ్యం

కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, మే 19

మార్చు గోదావరి జిల్లా అకిరానాడ తహసీల్‌లోని చాళాక్యారామం భీమేశ్వరాలయాన్ని జాతీయ ప్రాముఖ్యం కలిగిన స్థలంగా భారత ప్రభుత్వం గుర్తించింది, కేంద్రప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని అధికారి గెజిట్‌లో ప్రకటితమైనది.

భారత గస్తీ దళంతో ఘర్షణలో ముగ్గురు పాక్ సైనికుల మృతి

న్యూఢిల్లీ, మే 19

పాకిస్తాన్ సాయుధ సైనికులకు, భారత గస్తీదళానికి మధ్య తిత్వాల్‌కు ఈశాన్యదిశలో సుమారు 5 మైళ్ళ దూరాన నిన్న కాల్పులు జరిగిన ఫలితంగా పాక్ సైనికులు నలుగురు మరణించారు మరణించిన వారు గాయపడ్డట్టు నేడు ఇక్కడకుచేరినవార్తద్వారా తెలుస్తున్నది

పాకిస్తాన్ సైనికులు భారత భూభాగంలోకి జొచ్చి అడుగులవరకు చొచ్చుకువచ్చిన సమయంలో ఈ కాల్పులు జరిగాయి

యుద్ధవిరమణకు రేఖకు ఎనభై పైచిలుకు భారత భూభాగంలో స్థావరాన్ని నిర్మించాలని వచ్చిన పాకిస్తాన్ సైనికుల యత్నాన్ని మన గస్తీదళం అడ్డుకుంది

ఇరువైపులమధ్య సుమారు 10 నిముషాల సేపు కాల్పులు జరిగాయి. ఇద్దరు పాక్ సైనికులు పలాయనం చిత్తగించినట్టు కనిపించింది. తొమ్మిది రైఫిళ్ళను మందుగుండు సామగ్రిని గస్తీదళంవారు స్వాధీనపరచుకొన్నారు

పాకిస్తానీయులు ఎన్నో చెట్లను కొట్టి అక్కడ అంతకు ముందు పడవేసారు అక్కడ ఒక స్థావరాన్ని కూడా నిర్మించారు. ఆ ప్రాంతంలో చెట్లను నరికి పనిని కొనసాగించడానికే వారు ఆ స్థావరాన్ని నిర్మించి ఉంటారన్న ఈ విషయాన్ని భారత గస్తీదళం కాల్పులకు ముందే గమనించింది

యుద్ధవిరమణ రేఖను పాకిస్తాన్ అతిక్రమించినదని ఐక్యరాజ్య సమితి అధికారులకు ఫిర్యాదు చేసారు,

కొచ్చిన్‌లో నౌకానిర్మాణ కేంద్రంపై జపాన్‌తో చర్చలు

వచ్చేనెలలో అధికారబృందం పయనం

ఎర్నాకులం, మే 19

కొచ్చిన్‌లో రెండవ నౌకానిర్మాణ కేంద్రం స్థాపించే సందర్భంలో అధికార ప్రతినిధి బృందం వచ్చే మాసారంభంలో జపాన్ వెళ్ళి మిట్సుబిషి నౌకానిర్మాణ సంస్థతో చేసుకునే ఒప్పందపు నిబంధనలనుగురించి సంప్రదింపులు జరుపుతారని నేడు ఇక్కడ రవాణాశాఖ కేంద్రమంత్రి శ్రీ రాజ్ బహదూర్ వెల్లడించారు

ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కావలసిన రుణసౌకర్యములు ఏర్పాటు చేయటానికి, ఆర్థిక సహకారపు ఒప్పందాన్ని పూర్తి చేయటానికి జూన్ నెల 2వ వారంలో తానే స్వయంగా జపాన్ వెళ్ళవలసినట్టు కేంద్రమంత్రిచెప్పారు

కేంద్రమంత్రి శ్రీ రాజ్ బహదూర్ నేటిఉదయం ఎర్నాకులం వార్ఫునకు ప్రారంభోత్సవం జరుపుతూ వచ్చే మాసాంతానికి జపాన్ నౌకానిర్మాణ సంస్థకు భారత ప్రభుత్వమునకు నౌకానిర్మాణ కేంద్రస్థాపన విషయంలో ఒప్పందం పూర్తి కాగలదని. ఈ సంవత్సరాంతానికి ప్రాజెక్టు పని ప్రారంభం అవుతుందని కేంద్రమంత్రి చెప్పారు,

హైదరాబాద్ జిల్లాలో 153 పంచాయతీలలో ఏకగ్రీవ ఎన్నికలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 9

హైదరాబాదు జిల్లాలోని పంచాయితీలతో సూమారు 38 పంచాయితీలు పోటీ లేకుండా అభ్యర్థులను యెన్నుకొన్నాయి. జిల్లాలో మొత్తం 395 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. వీనిలో 153 పంచాయితీలలో ఏకగ్రీవ యెన్నికలు జరిగాయి.

ఏకగ్రీవ యెన్నికలు జరిగిన పంచాయితీలకు రు 2500 ల నుండి రు 5000 ల వరకు ప్రత్యేక గ్రాంట్లు యివ్వాలని రాష్ట్రప్రభుత్వం ఇదివరకే నిర్ణయించింది.

ఈ నెల 29 నుండి జూన్ 6 వరకు పంచాయితీలకు యెన్నికలు జరుగుతాయి.

జోగిపేట సమితిలో 30 పంచాయతీలలో ఏకగ్రీవ ఎన్నికలు

(ఆంధ్రభూమి విలేఖరి)

జోగిపేట, మే 19

జోగిపేట పంచాయతి సమితిలోని మొత్తం 48 పంచాయతి కమిటీలకు జరగనున్న ఎన్నికలలో నేడు దాఖలు చేసిన నామినేషన్ల ప్రకారం 30 పంచాయతి కమిటీలలో పోటీలేదు ఈ విధంగా పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నికలు జరగడానికి సమితి అధ్యక్షులు శ్రీ లక్ష్మారెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ చంద్రయ్య విశేషకృషి చేశారు. వీరు వివిధగ్రామాలలో పర్యటించి ఏకగ్రీవ ఎన్నికలు జరిపించవలసిన ఆవశ్యకతను వివరించి తమ కృషిలో సఫలులైనారు.

లావోస్ పరిణామాలపట్ల బ్రిటన్ ఆందోళన

లండన్ మే 19

లావోస్‌లో కమ్యూనిస్టు అనుకూలురైన పాథెట్ లావో దళాల దాడుల వలన ఉత్పన్నమైన పరిస్థితులపట్ల బ్రిటిష్ ప్రభుత్వం ఆందోళన పడుతున్నదనీ, అక్కడి పరిణామాలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నారనీ బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు

బ్రిటన్ అప్పుడే ఈవిషయమై రష్యా ప్రభుత్వంతో సంప్రదింపులు ప్రారంభించిందనీ, రష్యా, చైనా ప్రభుత్వాలతో ఇంకా చర్చలు జరుపుతామని కూడా ఆ ప్రతినిధి వివరించారు.

అక్టోబరు 24న ఉత్తర రొడీషియాకు సంపూర్ణస్వాతంత్ర్యం

లండన్, మే 19

వచ్చే అక్టోబరు 24వ తేదీన ఉత్తర రొడీషియా స్వాతంత్ర్యం పొంది జాంబియా రిపబ్లిక్‌గా అవతరించగలదని నేడు ఇక్కడ అధికారికంగా ప్రకటించారు.

అద్దెకు గలదు

వయిజాబాద్, థోబిఘాట్ వద్ద చుట్టు ఖాళీ స్థలంతో సర్వ ఆధునిక సౌకర్యాలు గలిగిన బంగళా అద్దెకు గలదు (2500 గజాలు) వలయువారు వరదేశి జనరల్ స్టోర్, హైదర్ గూడ, హైదరాబాద్ చిరునామాతో సంప్రదించండి. ఫోన్ : 34360 (ఆర్. 1286)

కావలెను

ఒక పృష్ఠరోగిని సాకడానికి ఒక మగనర్సు కావలెను మిలిటరీసర్వీసు నుంచి రిటయిరైన వారయితే మంచిది వలుకులబడివున్న వివ్యక్తి నుంచయినా సిఫారసువు స్వీకరం తీసుకొని అవసరాలలో తప్ప ఉదయం 7-30 నుంచి 8-30 గంటల మధ్య దిచండీరాం 61 వ నెంబరు రోడ్ సంగీతిందరాబాద్ (ఆర్ -1239)

నోటీసు

శ్రీ. శ్రీ. శివచంద్ర నాయుడు కుమారుడు. 159 కందస్వామి లేన్, గుల్జార్ బజార్, హైదరాబాద్ వాస్తవ్యులు అయిన శ్రీ కృష్ణమూర్తి నాయుడు దిగువ తెలిపిన ఆస్తిని నాకు విక్రయించడానికి ఒప్పుకుని ధరావతు రూపంలో కొంత అడ్వాన్సును కూడా తీసుకున్నారు.

హైదరాబాదు, సుల్తాన్ బజార్‌లో, రఘునాథ్‌బాగు ఎదుట కందస్వామి సందులో 4-4-888 నుంచి 4-4-856 నెంబరుగల ఇండ్లు.

ఎవరికైనా పదరు ఆస్తిపై ఏ విధమైన హక్కులున్నా వాటిని ఇప్పటి నుంచి ఒక వారం రోజులలోగా దిగువ సంతకంచేసిన వారికి తెలియజేయాలి.

లేని ఎడల ఎవ్వరికీ ఏ హక్కులు లేవట్టుగా భావించి అమ్మకం వ్యవహారం పూర్తిచేసుకోబడును, గడువు తర్వాత వచ్చేహక్కులు, ఆక్షేపణలు ఏ మాత్రం చెల్లవు.

తేదీ: 20-5-1964 పి.డి దేశాయ్,

కేరాఫ్. దేశాయ్ కెమికల్ కం.,

ఆబిడ్ రోడ్, హైదరాబాద్.

టెండర్ నోటీసు

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ హుసేన్ సాగర్ వద్ద శివింద్రాబాద్ డివిజన్ వాటర్ పంప్ హౌస్ ప్రక్కనేవున్న స్థలంలో లారీలను తూకంవేసే యంత్రాలనుస్థాపించడానికి సీలువేసిన టెండర్లు హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఆడ్మిన్ సూపరింటెండెంట్‌కు 1964 జూన్ 16వ తేదీ మధ్యాహ్నం 4 గంటలలోగా చేరేటట్టు పంపవలసినవిగా కోరబడుతున్నది. టెండర్ షరతులను ఆడ్మిన్ సూపరింటెండెంట్ నుండి పొందవచ్చు.

(సం) ఐ.సుబ్బరాజు

ఆడ్మిన్ సూపరింటెండెంట్

సెంట్రల్ రైల్వే

పాడయిపోయే వస్తువుల గురించి మద్రాసు - ఢిల్లీల నడుమ ఎయిర్ - కండిషన్డ్ పార్సెల్ వ్యాన్ సర్వీసు

పాడయిపోయే వస్తువులు అనగా తమలపాకులు, గ్రుడ్లు, కూరగాయాలు పండ్లు, అల్లం మొదలైన వాటిని పాడవకుండా రవాణాచేయడం కోసం మద్రాసు-ఢిల్లీల నడుమ అప్పటికప్పుడు ప్రకటించబడే కొన్నిరోజులలో వెం.17 మరియు 18 జనతా ఎక్స్‌ప్రెస్ ర

నాల్గవ ప్రణాళికలో క్షామనివారణ పథకాలకు ప్రాధాన్యం

ప్రధానికి బ్రహ్మానందరెడ్డి సూచన

హైదరాబాద్, మే 20

నాల్గవ పంచవర్ష ప్రణాళికలో క్షామనివారణకు, త్రాగునీటి సౌకర్యం ఉచిత ప్రాథమిక విద్యా కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యం యివ్వాలని ప్రధాన మంత్రిని కోరినట్లు నేడు విలేకరుల గోష్ఠిలో ముఖ్యమంత్రి శ్రీకాసు బ్రహ్మానందరెడ్డ చెప్పారు.

ప్రధాన మంత్రి ఈ ప్రతిపాదనను ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ అశోక మెహతాకు పంపించారు. నాల్గవ ప్రణాళిక లక్ష్యాలకు తుది రూపంయిచ్చేప్పుడు ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించ గలమని శ్రీ అశోక మెహతా ముఖ్యమంత్రికి ఒక లేఖ వ్రాశారు.

క్షామ నివారణ కార్యక్రమాలను తీవ్రతరం చేసేందుకు రు 200 కోట్ల కేంద్రనిధిని ఏర్పాటు చేయాలనిశాము సూచించినట్లు కూడా శ్రీ బ్రహ్మానంద రెడ్డికి తెలియజేశారు.

తమిళులలో హిందీ వ్యతిరేకత లేదని కామరాజ్ ప్రకటన

మంగుళూరు మే 20

తమిళనాడు ప్రజలు హిందీ భాషను అభ్యసించటానికి ఎటువంటి వ్యతిరేక భావాన్ని కలిగివుండలేదు హిందీ భాషను నిర్బంధంగా ప్రవేశపెట్టాలనే వారిపై ననే ప్రతికారభావం వుందని కూడా ఆయన చెప్పారు.

స్థానిక హిందీ ప్రచార సమితిలో డాక్టర్ యు పి. మల్లయ్య సార్మక భవనానికి శంకుస్థాపన అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ప్రారంభోత్సవం జరుపుతూ, హిందీని వ్యతిరేకించే వారు తమకు తామే చెరుపు చేసుకొంటున్నారన్నారు. స్వార్థపరులు దుూరాలోచనల పర్యవసానంగా ప్రజలు పెద్దతోవలను తొక్కే పక్షంలో, వారి పిల్లలు హిందీ భాషను అభ్యసించక పోవటం వల్ల, చిట్టచివరికి వారే కడగండ్లు అనుభవించవలసి వస్తుంది.

దక్షిణ భారత దేశంలో హిందీ ప్రచారానికై దక్షిణ భారత హిందీ ప్రచార సభ అమూల్యమైన సేవ చేస్తూందని శ్రీ కామరాజ్ ప్రశంసించారు.

స్వాతంత్ర్యోద్యమంలోను, హిందీ భాషా ప్రచారంలో స్వర్గీయ డాక్టర్ యు. పి. మల్లయ్య చేసిన నిస్వార్థ సేవను ఆయన ప్రశంసా పూర్వకంగా శ్లాఘించారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్ర మంత్రి శ్రీలాల్ బహాదుర్ శాస్త్రి ప్రసంగిస్తూ హిందీ భాషా ప్యాసం పట్ల ప్రజలకు గల ఉత్సాహాన్ని ప్రస్తుతించారు.

"హిందీ మన జాతీయ భాషకావటంలో ఎలాంటి సందేహంలేదు. కాగా హిందీ భాషను అభ్యసించటం అవసరం. హిందీ భాష బలవంతంగా ఉత్తరాదిపై విధించబడుతూందనేభావంఅక్కడక్కడ కనుపిస్తుంది. కాని యిలాంటి భావం కలుగ కూడదు. ఈ భావాన్ని తొలగించటం అవసరం"

లావోస్ తాటస్థ్య రక్షణావకాశాలపై అమెరికా పరిశీలన

వాషింగ్టన్, మే 20

లావోస్ స్వాతంత్ర్య, తాటస్థ్యాలను పరిరక్షించడానికి గైకొనవలసిన చర్యలను తమ ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అమెరికా విదేశాంగశాఖ నేడు ప్రకటించింది.

లావోస్‌లో లోగడ సంక్షోభ పరిస్థితి నెలకొన్నప్పుడు చేసినట్టుగానే ఈ సారికూడా థాయ్‌లెండ్‌కు సేనలు పంపడానికి అమెరికా సన్నాహమవుతున్నదా లేదా అనే విషయాన్ని తెలపడానికి విదేశాంగశాఖ ప్రతినిధి నిరాకరించారు.

లావోస్ స్వాతంత్ర్యతాటస్థాలలో పరిరక్షణకు అవసరమయ్యే పక్షం, నిర్దిష్ట చర్యను గైకొనబోమని చెప్పకుని ఆయన అన్నారు.

సైనికంగా జోక్యం చేసుకోనే అవకాశాలను ప్రస్తుతానికి అమెరికా పరిశీలించడంలేదని ఆయన అన్నారు.

పాథెట్ లావో సేనలు దాడి జరపకుండా చేయాలనే, ఆశయంతో దౌత్యరంగంలో కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

ఆంధ్రరాష్ట్రానికి రూపురేఖలు దిద్దిన సంజీవరెడ్డి

52వ జన్మదినోత్సవంలో ప్రముఖుల ప్రశంసలు

హైదరాబాద్, మే 20

రాష్ట్ర లెజిస్లేచరుపార్టీవాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, సమష్టి దేశ శ్రేయస్సుకు చేసిన అమూల్యమైన సేవకు ఆయన 52వజన్మదినాన్ని పురస్కరించుకుని, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిఅధ్యక్షతక్రింద ప్రశాంతంలో జరిగిన బహిరంగ సమావేశంలో జోహారులు సమర్పించారు.

గత రెండున్నర దశాబ్దాల కాలంలో శ్రీ సంజీవరెడ్డితో తనకుగల సన్నిహిత స్నేహవాత్సల్యాన్నిగురించి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ప్రస్తావిస్తూ, "శ్రీ సంజీవరెడ్డి నాయకత్వం లేకపోతే, ఆంధ్రప్రదేశ్ చరిత్ర నేటి తీరున వుండేదికాదు" అని అన్నారు

1956వసంవత్సరంలోఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు శ్రీ సంజీవరెడ్డి ప్రముఖ రాజకీయ వేత్త స్థానం అలంకరించారని ఆయన చెప్పారు. ఆ రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రలో బలహీన స్థితిలోవుంది. కాగా ప్రతిపక్ష వర్గాలు బలాన్ని సమకూర్చుకున్నాయి.

ఈ సందర్భంలో పరిశ్రమల శాఖ మంత్రి డాక్టరు ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య, హోం శాఖమంత్రి మీర్ అహమ్మద్ అలీఖాన్, డాక్టరు జి ఎస్. మేల్కోటె ప్రసంగిస్తూ శ్రీ సంజీవరెడ్డి గుణ గణాలను శ్లాఘించారు.

శ్రీ వేదప్రకాశ్ దుసాజ్ వందన సమర్పణ చేశారు.

డాక్టర్ కృష్ణారావు ఆంధ్ర వైద్యమండలి ఉపాధ్యక్షుడుగా ఎన్నిక

కాకినాడ మే 20

ఉమ్మడి మద్రాసు రాష్ట్ర మాజీ విద్యా మంత్రి, కాకినాడ వైద్యవిద్యా సంస్థ రిజిస్ట్రారు అయిన డాక్టర్ ఎం. కృష్ణారావు ఆంధ్ర వైద్య మండలి ఉపాధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. రాష్ట్ర మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ ఈ మండలికి అధ్యక్షుడుగా వుంటారు.

Printed by K. R. Pattabhiram, B.A. for the Proprietors at the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E. Editor: Gora Sastry.

బియ్యంధరల అదుపుదలలో వర్తకుల సహకారం అవసరం

కేరళ ఆహారశాఖమంత్రి అభ్యర్థన

ఎర్నాకులం, మే 20

ఆహార ధాన్యముల వర్తకులు, బియ్యం ధరలను తగ్గించటంలో ప్రభుత్వంతో సహకరించని పక్షంలో ధరల కంట్రోలును ప్రభుత్వం విధిగా అమలు పరచవని హెచ్చరించ గలదని కేరళ రాష్ట్ర ఆహార శాఖ మంత్రి శ్రీ ఇ పి పాలస్ ఆహార ధాన్యముల వాణిజ్య ప్రతినిధుల సమావేశంలో చెప్పారు. ఇందువల్ల వాణిజ్యానికి ప్రజలకు తీవ్రమైన చిక్కులు కలుగుతాయని ఆయన అన్నారు.

ఇటీవల కొన్ని రోజుల నుండి విపరీతంగా పెరిగిపోతున్న బియ్యం ధరలను అదుపులో నుంచటానికి వర్తకులు సందర్భోచితంగా ముందడుగు వేసి ప్రభుత్వంతో సహకరిస్తారనే అశాభావం అయిన ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ ఏటా ఎగుమతి చేస్తున్న 69 లక్షలు టన్నుల బియ్యం సరఫరా నుండి రాష్ట్రపు వార్షిక కోరత భర్తీ చేయబడుతూందని శ్రీ పాలస్ చెప్పారు, కాగా ఆంధ్రప్రదేశ్‌లోని బియ్యపు మార్కెటు ధరలను బట్టి కేరళ మార్కెటు ధరలు నిర్ణయించ బడుతున్నాయి.

కేరళ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 40 మంది ఆహార ధాన్యముల వాణిజ్య ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. పెరుగుతున్న బియ్యం ధరలను అదుపులో నుంచటానికి తిసుకోవలసిన చర్యలను గురించి చర్చించారు.

రాష్ట్రంలోని చౌకడిపోల ద్వారా బియ్యం సరఫరా చేయటం వల్ల ఈ వారంలో సరఫరా ప్రమాణం రెట్టింపు ఐనందువల్ల ధరలు స్థిరంగా ఉన్నాయని శ్రీ పాలస్ చెప్పారు.

జనగామలో బ్యాంక్ ఉద్యోగికి వీడ్కోలు

జనగామ, మే 20

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ మేనేజర్ శ్రీ వి. భాస్కరరావు సూర్యాపేటకు బదిలీఅయిన సందర్భంలో ఆయనకు బ్యాంక్ సిబ్బంది సంఘం వీడ్కోలు ఇచ్చారు. శ్రీ భాస్కరరావు స్థానే శ్రీ సి. ఆర్. సత్యనారాయణ నియమితులైనారు.

లండన్, మే 20

లావోస్‌లో యుద్ధాన్ని విరమింపచేయడానికి పలుకుబడి వినియోగించవలసినదిగా చైనాను బ్రిటన్ అధికారికంగా కోరినట్లు అభిజ్ఞావర్గాలవారు నేడు ఇక్కడ తెలిపారు.

విదేశాంగమంత్రి బట్లర్ ఆదేశాన్ని పురస్కరించుకొని పెకింగులోని బ్రిటిష్ దౌత్యాధికారి సైనిధంగా కోరారు.

ధరల పెరుగుదల

(2వ పేజీ తరువాయి)

వారికి నూలు సరఫరాలో ఇబ్బందులు ఏర్పడడం.

చేనేత పరిశ్రమ వృత్తిగాగల 25 లక్షల మంది ఉపయోగించే 4.5 లక్షల మగ్గాలలో 2.8 లక్షల మగ్గాలు, 841 చేనేత సహకార సంస్థలలో ఉన్నారు. వారికి ఆ సంస్థల ద్వారా కావలసిన నూలు సరఫరాకు ఏర్పాటు చేయబడుతుంది. మిగిలిన సుమారు రెండు లక్షల మగ్గాలను నడపడానికి కావలసిన డబ్బు సహాయం, నూలు సరఫరా చేయుటకు సరయిన సంస్థలు లేవు.

ధన సహాయం

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో చేనేత పరిశ్రమ ప్రాముఖ్యతను గమనించి, దాని వల్ల జీవనోపాధి సంపాదించుకుంటూన్న వారి అవసరాలను గమనించి వారికి అవసరమయిన వివిధ రకాల సహాయం లభింపజేయడం ప్రభుత్వ విధి. వారికి తగినంత డబ్బు సహాయం చేయడానికి (అనగా పెట్టుబడిగా అప్పుఈయడానికి) ప్రత్యేకసంస్థను ఒకదానిని నెలకొల్పడం అవసరం.

చేనేత పరిశ్రమ ముఖ్య సమస్యలలో ఒకటి మగ్గాలతో నేసిన బట్టల అమ్మకానికి విరివిగా నడుపాయాలు లేకపోవడం. రాష్ట్రంలో సుమారు 300 డిపోలద్వారా ఇప్పుడు ఈ బట్టల అమ్మకం సాగుతోంది ఐతే మన చేనేత వస్త్రాలకు ఇతర రాష్ట్రాలలో ఉన్న డిమాండును పురస్కరించుకుని వివిధ రాష్ట్రాలలో ఆయా ప్రభుత్వాల సహకారంతో అమ్మకపు డిపోలు ఏర్పాటు చేయడం అవసరం. ఇది ప్రభుత్వం చేయవలసిన పని.

నూలు సరఫరా

అటువైన చేనేత వస్త్రాల అమ్మకంలో ఈయబడే "రిబేట్" సొమ్మును చేనేత పరిశ్రమవారికి అందజేయడంలో చాలా ఆలస్యం జరుగుతోంది. పోయిన సంవత్సరం ఈ సందర్భంలో 91.1 లక్షల రూపాయల రిబేటు పరిశ్రమకు అందజేయవలసి ఉండగా 57.50 లక్షల రూపాయలు మాత్రం అందజేయబడినట్లు తెలుస్తుంది. మిగిలిన బాకీసొమ్ము కూడ వారికి త్వరలో అందేటట్లు చేయడం, ఇకముందు ఇట్టి ఆలస్యం ఉండకుండా చూడడం ప్రభుత్వ విధి.

చేనేత పరిశ్రమకు ఆయువుపట్టు నూలు. ఎప్పటికప్పుడు మగ్గాలకు పూర్తిపని ఉండేట్లుచూడడానికి అవసరమయినంత నూలు అందజేయడం ముఖ్యం. ఈ సందర్భంలో ఏర్పడ్డ కొరతను తీర్చడానికి మన రాష్ట్రంలో ఇప్పటికే మూడు సహకార నూలు తయారుచేసే మిల్లులు ఏర్పాటు కాబడ్డాయి. మరొక ఆరు మిల్లులు మూడవ ప్రణాళిక చివరకు ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. పాలుగల ప్రణాళికలో ప్రతి జిల్లాలోనూ ఒక సహకార నూలు మిల్లు నెలకొల్పడం ప్రభుత్వ ఆశయమని చెప్పబడుతోంది. కార్యక్రమం ఆశించినట్లు నెరవేరేందుకు కట్టుదిట్టం చేయవలసి ఉంది.

చేనేత పరిశ్రమలో 1952 లో క్లిష్ట పరిస్థితి ఏర్పడినప్పటినుండి ఆ పరిశ్రమ సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ, కొంతవరకు చేనేత పనివారిలో ఏర్పడ్డ పరస్పర విభేదాల వల్ల, కొంతవరకు ప్రభుత్వ అలసత్వంవల్ల అట్టి పరిష్కారానికి అడ్డు ఏర్పడుతోంది.

"అత్యవసర పరిస్థితి" ఎర్పడిన తరువాత యీ పరిశ్రమాభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం మూడవ ప్రణాళికలో కేటాయించిన 540 లక్షల రూపాయలలో, 400 లక్షల రూపాయలు కోత రావడంతో అభివృద్ధి కార్యక్రమం మరికొంత కుంటుబడింది.

ఈ దృష్ట్యా ముందుముందు యీ పరిశ్రమాభివృద్ధికి అవసరమయిన కార్యక్రమాలు జాగ్రత్తగా, తొందరగా జరిగేట్లు చూచే ఆవశ్యకత ఎక్కువయింది.

పేపరుమిల్లు అమ్మకం

రాజమండ్రి పేపరుమిల్లు నిర్వహణ ఒక జాయింట్ స్టాక్ కంపెనీ అధ్వర్యానికి మార్చడానికి రాష్ట్రప్రభుత్వం చేసుకున్న నిర్ణయంలో తుదిఘట్టం. ఆ విషయంలో "వెస్టుకోస్టు పేపరుమిల్లు" యాజమాన్యంతో ప్రభుత్వం అగ్రిమెంటుపై సంతకం చేయడంతో పూర్తయింది.

"ఆంధ్రప్రదేశ్ పేపరుమిల్లు లిమిటెడ్" అనే పేరుతో జాయింట్ స్టాక్ కంపెనీ ఒకటి ఏర్పాటు అవుతుంది. దాని లో వెస్టుకోస్టు పేపరుమిల్లు మూడవవంతు వాటా, ఆంధ్ర ప్రభుత్వం మూడవవంతు వాటా కలిగి ఉంటాయి. మిగిలిన మూడవవంతు వాటా ధనం ప్రజల చందాకు కేటాయించబడుతుంది.

ఇదివరకే దిగుమతి అయిన యంత్రాలను నెలకొల్పి కొత్త కంపెనీ ఉత్పత్తి మొదలు పెట్టడానికి రెండు సంవత్సరాలు పట్టవచ్చు. దానికి కావలసిన పెట్టుబడిధనం, ఇతర కార్యకలాపాలు కొత్తగా ఏర్పాటయిన కంపెనివారే చూసుకుంటారు. ఇప్పటివరకు ప్రభుత్వం. యీ సందర్భంలో ఖర్చు పెట్టిన సొమ్ము కంపెనికిఅప్పుగా ఇచ్చినట్లు చూపబడుతుంది. మిల్లు వ్యవహారాలన్నీ ప్రభుత్వం. వెస్టుకోస్టు పేపరుమిల్లు, ఇతర వాటాదార్లు చేసే నియమించబడిన లేక ఎన్నుకోబడిన డైరెక్టర్ల యాజమాన్యం క్రింద నడుస్తాయి. రోజుకు వంద టన్నుల కాగితం తయారుచేయడానికి వీలుగా విస్తరణ కార్యక్రమం రూపొందించ బడుతుంది.

నర్సుల వేతనాలను పెంచాలని అభ్యర్థన

హైదరాబాద్, మే 19

నర్సింగ్ వృత్తిలో తగినంత మంది మహిళలు ప్రవేశించేవరకూ, మగవారిని కూడా నర్సులుగా తీసుకొంటూ వుండాలని రాష్ట్ర బార్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ ఎస్. మాల కొండారెడ్డి సూచించారు.

(నర్సుల వారోత్సవం) సందర్భంగా ఏర్పాటయిన నిలోఫర్ ఆస్పత్రి నర్సుల సమావేశంలో ప్రసంగిస్తూ నర్సింగు వృత్తి తగిన అర్హతలున్న మహిళలను ఆకర్షించలేకపోతున్నదనీ, వారు ఈ వృత్తిపట్ల చిన్న చూపు చూడడానికి కులాల పద్ధతే కారణమనీ ఆయన అన్నారు.

ప్రతి 3 లేక 4 రోగులకు ఒక నర్సు వుండాలనీ కనిసం రు 250 నుండి 500 వరకు నర్సులకు వేతనాలు లభించాలనీ కొత్తగా ఈ వృత్తిలో చేరేవారుకనీసం ఒక సంవత్సరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పని చేయాలని కోరాలనీ అక్కడివారికి అవసరమైన సౌకర్యాలు కలిగించాలనీ శ్రీ మాల కొండారెడ్డి సూచించారు.

డాక్టర్ బెగామీ సభకు అధ్యక్షత వహించారు.

నిలోఫర్ ఆస్పత్రిసూపరింటెండెంట్ డాక్టర్ హరీష్‌చంద్ర ప్రసంగిస్తూ అనేక ఆస్పత్రులకు తగినంతమంది నర్సులు లభించడంలేదని చెల్లడించారు.

ప్రారంభంలో శ్రీమతి ఎస్. సత్యవతి అతిథులకు స్వాగతం చెప్పారు, కుమారి వి. సులోచన నర్సెస్ వారోత్సవంపై ఒక నివేదిక చదివారు.

గాంధీ ఆస్పత్రి నర్సింగు సూపరింటెండెంట్ శ్రీమతి భద్రమ్మ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు.

చవాన్‌కు సైనిక లాంఛనాలతో పెంటాగన్ స్వాగతం

వాషింగ్టన్, మే 19

భారత రక్షణమంత్రి శ్రీవై. బి. చవాన్ నేడిక్కడ అమెరికా రక్షణ శాఖకు వచ్చినప్పుడు శ్రీ రాబర్ట్ మకనమారాఆయనకు సకల సైనికలాంఛనాలతో స్వాగతం చెప్పారు.

భారత దేశపు దీర్ఘకాలిక సైనికావసరాలపై చర్చలకుగాను నిన్న వాషింగ్టన్ వచ్చినతర్వాత చవాన్ పాల్గొన్న మొదటి అధికార కార్యక్రమం ఇదే.

పెంటాగన్‌లో సైనిక లాంఛనాలు పూర్తికాగానే చవాన్, ఆయన సిబ్బంది ఆర్లింగ్టన్ నేషనల్ సెమెట్రీకి వెళ్ళి అజ్ఞాత సైనికుని సమాధిపైన, కెన్నెడీ సమాధి వద్ద పుష్పగుచ్ఛాలనుంచారు.

ఇండియాకు అమెరికా సైనిక సహాయంపై చవాన్ రేపు మక్‌నమరా తదితరులతో చర్చలు జరుపుతారు.

తర్వాత శ్రీ చవాన్ అమెరికా త్రివిధదళాల ఉమ్మడి కార్యాలయాధ్యక్షుడు జనరల్ మాక్స్‌వెల్ టేలర్‌ను కలుసుకున్నారు.

సుల్తానాబాద్ సమితి పాఠశాలలలో నూటికి 96 మంది ఉత్తీర్ణత

కరీంనగర్, మే 20

సుల్తానాబాద్ పంచాయతీ సమితి అధ్వర్యాన కల ప్రాథమిక పాఠశాలన్నిటికీ బోర్డు పరీక్షా విధానాన్ని అమలు పరిచారు. ఈ సమితి క్రింద కల ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులందరూ సమావేశమై తమ పాఠశాలలలోని 5వ తరగతి విద్యార్థులందరికీ ఉమ్మడి పరీక్షా ప్రశ్నాలద్వారా పరీక్షలు జరపాలని నిర్ణయించారు. ఈ పరీక్షలు ఈ ఏప్రిల్ 13నుండి 18 వరకు జరిగాయి. సమితి కేంద్ర కార్యాలయంనుండి అక్కుచేసిన పరీక్షా ప్రశ్నాలు ఏ రోజుకారోజు పంపించారు. ఏప్రిల్ 24 న పరీక్షా ఫలితాలు ప్రకటించగా నూటికి 96మంది ఉత్తీర్ణులయ్యారు.

ఉత్తమ పంచాయతీగా కోమళ్ళగ్రామం ఎన్నిక

(ఆంధ్రభూమి విలేకరి)

జనగామ, మే 20

పంచాయతీ ఎన్నికల సందర్భంగా స్థానిక కాంగ్రెసు ప్రముఖులతో సంప్రతింపులు జరపడానికై రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి ఈ నెల 15న ఇక్కడికి వచ్చారు. స్థానిక నాయకులను కలుసుకొన్నమీదట ఆయన బచ్చన్నపేట, అయినాపూర్ మొదలైన గ్రామాలను సందర్శించారు.

జనగామ బ్లాక్ స్థాయిలో కోమళ్ళ గ్రామాన్ని 1963-64 సంవత్సరంలో ఉత్తమ పంచాయతీగా ఎన్నికచేసారు.

ప్రత్తి పంట

రెండుపందల ఎకరాల భూమిలో నిరుడు లక్ష్మి ప్రత్తి పంటను వేసారు.

మహిళలకోరకు శిక్షణ శిబిరం

గత డిసెంబరులో పెంబర్తిగ్రామంలో మహిళల కొరకు గ్రామ సహాయక శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో గృహనిర్మాణం, ప్రాథమిక ఆరోగ్య సూత్రాలు, కోళ్ళ పెంపకం మొదలైన వాటిలో మహిళలకు శిక్షణ ఇచ్చారు.

ట్రెయిన్‌క్రింద పడిన వ్యక్తికి తీవ్రగాయాలు

నరసంపేట మే 20

ఈ నెల 16వ తేదీ ఉదయం హైదరాబాదు నుండి పూరివెళ్ళే ప్యాసింజర్ ట్రెయిన్ వెస్ట్కొండ స్టేషన్‌లో ఆగకముందే దిగడానికి ప్రయత్నించిన 50సంవత్సరములవ్యక్తి, ట్రెయిన్ క్రింద పడగా, ఆతని రెండుకాళ్ళూ తెగిపోయినవి. ఆతనిని వరంగల్ ఎం.జి. ఎం. ఆసుపత్రిలో చేర్పించారు.

ముగ్గురు సైనికాధికారుల పదవీకాలం పొడిగింపు

న్యూఢిల్లీ, మే 19

మధ్య మండలం కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ కె. బహదూర్ సింగ్ పదవీ కాలాన్ని 1966 ఆగస్టు వరకు తూర్పుమండలం కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ పి. పి. కుమారమంగళం పదవీ కాలాన్ని 1967 ఏప్రిల్ వరకు ప్రభుత్వం పొడిగించినట్లు తెలుస్తున్నది.

సైనిక ప్రధాన కార్యాలయం క్వార్టర్ మాస్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ పి. కె. కోచర్ పదవీకాలాన్ని 1967 మే వరకు పొడిగించారు

పొడిగించిన పదవీ కాలం పూర్తవగానే సాయుధ దళాల డిప్యూటీ ప్రధాధికారి లెఫ్టినెంట్ ఎం. యస్. వాడాలియా 1964 నవంబర్ లో పదవీ విరమణ చేస్తారు. దక్షిణ మండలం కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ఎల్. పి. సేన్ 1965 మే లో పదవీ విరమణ చేస్తారు.

ప్రధాని పత్రికాగోష్ఠి

న్యూఢిల్లీ, మే 19

మే 20వ తేదీనాడు జరగవలిసిన ప్రధాని పత్రికాగోష్ఠి శుక్రవారంనాటికి వాయిదా పడింది.

హెచ్చరిక

కిర్లోస్కర్ యింజను ఎక్కువ ప్రజాదరణ పొందుటవలన గిరాకి హెచ్చగుచున్నది. రైతులు వారి సొంత బాధ్యతల మీద ముందుగా ఆర్డర్లు ఈయవలసినదిగా కోరుచున్నాము.

మోసపుబుద్ధిగల వర్తకులు నకిలీ యింజన్లు మంచి యింజన్లుగా చలామణి చేయుచున్నారు. అట్టి మోసములపాలుగాకుండా యుండుటకు రైతులు కిర్లోస్కర్ యింజన్లను రిజిష్టర్డు డీలర్ల వద్దనే కొనవలసినదిగా హెచ్చరించుచున్నాము.

తెలంగాణాకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:

గుంటి అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్

సికిందరాబాద్



ఆకాశవాణి — శుక్రవారం 22-5-1964

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని: శ్యామలాదండకము 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంకీర్తనం (భక్తి పాటలు) 7-20 గాంధీమార్గము 7-45 ఎం. ఎస్. పెద్దైః ఖయాల్ 8-00ఆంగ్లములోవార్తలు 8-15బృందగానం 8-30 పాఠాల సావిత్రి 9-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మ॥ 12-30కార్మికులకార్యక్రమము (విజయవాడనుండిరిలే) 1-00 వనితావాణి (విజయవాడనుండి రిలే) 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు2-00హైదరాబాద్ బి వలె2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాదు బి వలె 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15ప్రస్తుతాంశం 6-20 మరాఠీక్షేత్రలకు 7-00 తెలుగులోవార్తలు 7-15ప్రసంగం (ఉర్దూ) 7-30 హైదరాబాద్ బి వలె 7-45 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాస్ నుండి రిలే) 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 సాహిత్యనందిని (విజయవాడనుండిరిలే) 9-45 ఎం. ఎస్. పెద్దైః ఖయాల్ 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి జనగణమన.

హైదరాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 2-00 వాతావరణ సూచన కరంబు 2-30 ప్రసారసమాప్తి.

30.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 జయభేరి రూపకం 7-45 హైదరాబాద్ ఎ వలె 9-25 విరామసంగీతం 9-30 హైదరాబాద్ ఎ వలె 9-45 పాఠాల సావిత్రి 10-30 హైదరాబాద్ ఎ వలె 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

కడప

265.5 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా॥ 6-00 నుండి రా॥ 9-30వరకు

89.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

90.12 మీ (4990 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె 9-00 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభోదయం 6-40 ఆంగ్లంలో వార్తలు 6-45 భక్తిరంజని (హైదరాబాద్ నుండిరిలే) 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులోవార్తలు 7-15 ప్రసారవిశేషాలు 7-20 గాంధీ మార్గము 7-45 అల్లం కోటీశ్వరరావు గోటువాద్యం 8-00 ఆంగ్లములో వార్తలు 8-15లలితసంగీతం (హైదరాబాద్ నుండిరిలే) 8-30 హైదరాబాద్ వలె 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 వనితావాణి 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రస్తుతాంశం (హైదరాబాద్ నుండి రిలే) 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 జయభేరి రూపకం (హైదరాబాదు నుండి రిలే) 7-45 సంగీతకచేరీ (మద్రాస్ నుండి రిలే) 9-00 ఆంగ్లములో వార్తలు 9-25 స్వరలహరి 9-30 సాహిత్యనందిని 9-45 అల్లం కోటీశ్వరరావు: గోటువాద్యం 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి జనగణమన.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండర్ నోటీసు

క్రింద కట్టడపు పనులు చేయుటకై రిజిస్టరైన కంట్రాక్టర్ల, ప్రసిద్ధివహించిన సంస్థలవద్దనుండి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ల ప్రతిదానికి నియమితమైన తేదీలలో సాయంత్రము 3-00 గంటలవరకు హైద్రాబాదు ప్రధాన కార్యస్థానంగాగల మెదకు సర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీయరుగారిచే స్వీకరించబడును.

అదేరోజు సాయంత్రము 3-30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండర్ల అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతించబడును.

వ.సం.	పనుల పేర్లు	కంట్రాక్టు పద్ధతి	బయానా ధనం మొత్తము	అగ్రిమెంట్ బాండ్ వ్రాయు సమయములో చెల్లించవలసిన సెక్యూరిటి ధరావత్తు	పని పూర్తి చేయవలసిన కాల పరిమితి	టెండరు పత్రములు ధర అమ్మకపు వన్నుతోసహా	టెండర్లు స్వీకరించు తేది	టెండర్లు అమ్మకపు తేది	టెండరు కొరకువ్రతము స్వీకరించు తేది
1.	అల్లాపూర్ గ్రామం, తాండూరు తాలూకాలో అల్లాప